Pubilshed from vijayawada

PRGI NO : APTEL/2011/41440

ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 | సంచిక : 200 | సోమవారం | నవంబర్ 16, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 15 | Issue No : 200 | MONDAY | 16 NOVEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సహకరించండి


- తుమ్మిడిహెట్టి నిర్మాణంపై మహారాష్ట్రను ఒప్పించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి
- ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026కు ప్రధానమంత్రికి ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి, ఢిల్లీ

తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల పనులు వేగవంతం చేశామని, భూ నిర్వాసితులకు పరిహారం వేగంగా అందజేస్తున్నామని ప్రధానమంత్రికి సీఎం తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి అధికారిక నివాసంలో ఆదివారం సమావేశం అయ్యారు.

- మిగతా 2లో..





రాష్ట్రానికి తప్పని మరో తుఫాన్

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి ఆగ్నేయ బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలోని వాయుగుండం గడిచిన 6 గంటల్లో గంటకు 15కిమీ వేగంతో ఉత్తరవాయవ్య దిశగా కదులుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజిఎస్ సిఈవో ప్రఖర్ జైన్ తెలిపారు.

లోపల పేజీలో

కోస్తాంధ్రలో మౌలిక వసతుల బలోపేతానికి కేంద్రం సహకరించాలి

- కేంద్ర బృందంతో సీఎం చంద్రబాబు వర్చువల్ సమావేశం
- వరుస తుఫాన్లతో వచ్చిన నష్టాన్ని కేంద్ర బృందానికి వివరించిన ముఖ్యమంత్రి
- రాష్ట్రానికి తక్షణ తుఫాన్ సాయం అవసరం : ముఖ్యమంత్రి
- తుఫాన్ నష్టం తీవ్రంగా ఉందని తమ పరిశీలనలో గమనించామని సీఎంకు తెలిపిన కేంద్ర బృందం
- మురసుతో రాష్ట్రానికి రూ.2,484 కోట్ల నష్టం.. 1.43 లక్షల హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు

వివరాలు 2పే..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

రాష్ట్రానికి తక్షణ తుఫాన్ సహాయం అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర బృందానికి తెలిపారు. మురసు తుఫాన్ నష్టాన్ని అంచనా వేయడానికి రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో వర్చువల్‌గా సమావేశమైంది. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం క్షేత్రస్థాయిలో తాము పరిశీలించిన అంశాలను ముఖ్యమంత్రికి వివరించింది.





భక్తుల రద్దీతో కిటకిటలాడిన “ఇంద్రకీలాద్రి”

- భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించిన చైర్మన్, ఈవో

ప్రజాభూమి ప్రతినిధి,– ఇంద్రకీలాద్రి : పవిత్ర కార్తీక మాసం, ఆదివారం సెలవు దినాన్ని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. తెల్లవారుజాము నుండే శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనం కోసం భక్తులు భారీగా తరలిరావడంతో క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ భక్తుల జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు గాను

2 లో



సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం కావాలి

- నాయకులు, కార్యకర్తలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపు
- నిమ్మాడ క్యాంపు కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు
- సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజలు పట్టం కట్టారు

వివరాలు 2లో..

ప్రజాభూమి ప్రతినిధి,నిమ్మాడ

ఇటీవల జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో సాధించిన అఖండ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని, మరికొద్ది రోజుల్లో జరగనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి నాలుగు మండలాల పరిధిలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

సంక్షేమ, అభివృద్ధి పాలనకు ప్రజల మద్దతు

ఇటీవల జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారని,



పంచాయతీ ఎన్నికల్లోనూ దౌర్జన్యాలేనా?

- మీడియా సమావేశంలో మల్లాది విష్ణు, మనోహర్‌రెడ్డి డిమాండ్ పోలీసు కేసులు, దౌర్జన్యాలను ఆశ్రయిస్తోంది
- ఎన్నికల ప్రక్రియను అడ్డుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుని ప్రతి అభ్యర్థికి స్వేచ్ఛగా నామినేషన్ వేసే అవకాశం కల్పించాలి

లోపల పేజీలో

- మీడియా సమావేశంలో మల్లాది విష్ణు, మనోహర్‌రెడ్డి డిమాండ్

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ధీమా
- మున్సిపల్, పరిషత్ ఎన్నికల ఫలితాలే పంచాయతీ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతాయి
- వైసీపీ ఆరోపణలు అవాస్తవం.. ప్రజలను తప్పదోవ పట్టించే ప్రయత్నాలను మంత్రి ఖండన
- పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితిలో వైసీపీ రాజకీయ డ్రామాలు

పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులదే ఘనవిజయం

ప్రజాభూమి ప్రతినిధి,నంద్యాల: రానున్న పంచాయతీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గతంలో జరిగిన మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో కూటమి సాధించిన అఖండ విజయాన్ని పంచాయతీ ఎన్నికల్లోనూ పునరావృతం చేస్తామని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా ఆదివారం కొలిమిగుండ్ల మండలంలోని బెలుం కేవ్స్ ఎదురుగా ఉన్న బృందావన కన్వెన్షన్ సెంటర్‌లో ఎన్డీఏ కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణ, గ్రామస్థాయిలో కూటమి పార్టీల మధ్య సమన్వయం, నాయకులు, కార్యకర్తల భాగస్వామ్యం, ఎన్నికల సన్నద్ధత తదితర అంశాలపై చర్చించారు.

2 - సెకోలో



అక్కన్న మాదన్న గుహ ఆవరణలో

కిరాతార్జున శాసన స్తంభం పరిశీలన”

ప్రజాభూమి ప్రతినిధి, ఇంద్రకీలాద్రి :

ఇంద్రకీలాద్రి దిగువన కనకదుర్గ నగర్‌లో ఉన్న చారిత్రాత్మక అక్కన్న మాదన్న గుహలలో కొలువుదీరిన పరమేశ్వరుణ్ణి దేవస్థాన ట్రస్ట్ బోర్డు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ ఆదివారం ఉదయం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. అనంతరం చైర్మన్, ఈవో ఇంద్రకీలాద్రి ప్రాచీన చరిత్రను వివరించే అరుదైన 'కిరాతార్జున శాసన స్తంభం'ను క్షుణ్ణంగా పరిశీలించారు. గుహల లోపల

2 లో



మొదలైన పంచాయితీ ఎన్నికలు

జిల్లాలో ఎన్ని పంచాయతీలు ఏకగ్రీవమవుతాయో?

ప్రజాభూమి బ్యూరో, మచిలీపట్నం:

కృష్ణా జిల్లాలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి దశ ఎన్నికలు గుడివాడ డివిజన్ లోని 6 మండలాల్లోని పంచాయితీల్లో ఎన్నికలు జరుగుతాయి. ఈ మేరకు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. పంచాయతీల్లో వార్డుల రిజర్వేషన్ కూడా ప్రకటించింది. మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో కృష్ణా జిల్లాలో మొత్తం 491 పంచాయతీలకు ఎన్నికలు నిర్వహిస్తారు. మొదటి దశ ఎన్నికలు ఈ నెల 15 ఆదివారం నుంచి 17వ తేదీ సాయంత్రం వరకూ నామినేషన్లను అధికారులు స్వీకరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ 21న కాగా, పోటీ చేసే అభ్యర్థుల నిఖర జాబితా కూడా అదే రోజు వెల్లడిస్తారు. ఈ నెల 26న పోలింగ్ జరగటం, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన పంచాయతీల్లో ప్రకటిస్తారు. మొదటివిడత గుడివాడ డివిజన్ లోని 6 మండలాల్లో పంచాయతీలు ఉన్నాయి. ఈ మొత్తం పంచాయతీల్లో 1304 వార్డులు వుండగా, 1342 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు.

గుడివాడ డివిజన్‌లో వున్న మండలాలు:

1) బాపులపాడు – 27 పంచాయతీలు 288 వార్డులు, 306 పోలింగ్ కేంద్రాలు.

2) గన్నవరం – 21 పంచాయతీలు, 234 వార్డులు, 254 పోలింగ్ కేంద్రాలు

- మిగతా 2లో..

ప్రజాభూమి
సోమవారం 16 నవంబర్ 2026

కోస్తాంధ్రలో మౌలిక వసతుల బలోపేతానికి కేంద్రం సహకరించాలి

కోస్తాంధ్రలో మౌలిక వసతుల బలోపేతానికి కేంద్రం సహకరించాలి
ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:
రాష్ట్రంలో ఎల్ నినో, వరుస తుఫాన్ల వల్ల ఎదుర్కొంటున్న పరిస్థితులను సీఎం చంద్రబాబు వివరించగా... తాము క్షేత్రస్థాయిలో పరిశీలించిన విషయాలను కేంద్ర బృందం ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో తుఫాన్ ప్రభావం, ప్రభుత్వం చేపట్టిన ముందస్తు చర్యలు, సహాయక కార్యక్రమాలు, పునరుద్ధరణ పనుల గురించి ముఖ్యమంత్రి వివరించారు. వరుస తుఫాన్లతో రైతులు సహా వివిధ రంగాలకు భారీగా నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి తక్షణ సాయాన్ని కేంద్రం అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాపడ్డారు. అలాగే తీర ప్రాంతంలో తుఫాన్లకు దెబ్బతినకుండా మౌళిక సదుపాయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని... ఈ మేరకు కేంద్రం సహకారం ఇవ్వాలన్నారు. కేంద్ర బృందం కూడా క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసింది కాబట్టి... కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చే నివేదికలో ఇక్కడ జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో వివరించాలని ముఖ్యమంత్రి కోరారు. వీలైనంత త్వరగా నివేదికను సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి సూచించారు.
కేంద్ర బృందం పరిశీలనలో కీలక అంశాలులి
కేంద్ర బృందం తాము క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ముఖ్యమంత్రికి వివరించింది. ఫ్లాష్ ఫ్లడ్స్ కారణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని, విద్యుత్ స్తంభాలకు కూడా భారీ నష్టం వాటిల్లిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే కాలువలు, వాగుల్లో పూడికతీత పనులు చేపట్టడం వల్ల నష్టం చాలావరకు తగ్గిందని అభిప్రాయపడింది. ప్రత్తి వంటి వాణిజ్య పంటలకు బీమా ప్రీమియం అధికంగా ఉండటంతో ఎక్కువ మంది రైతులు బీమా చేయించుకోలేదనే విషయాన్ని గుర్తించినట్టు పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో కచ్చా ఇళ్లు తుఫాన్ కారణంగా దెబ్బతిన్నాయని, బాధిత కుటుంబాలకు 30 రోజుల్లో మూడుసార్లు రేషన్ అందించే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్రీ-స్కూల్ యూనిఫామ్స్ అందించాలని, తుఫాన్ ప్రభావానికి గురైన గిరిజనులను ప్రత్యేకంగా ఆదుకోవాలని తెలిపింది. ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ పద్ధతుల్లో సాగు చేస్తూ నష్టపోయిన రైతులకు అధిక పరిహారం అందించే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అర్నబ్ తుఫాన్‌తో పోలిస్తే మురసు తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలతో తూర్పుగోదావరి జిల్లాలో వరి పంటకు 80 శాతం, ఏలూరు జిల్లాలో 90 శాతం వరకూ నష్టం వాటిల్లినట్లు పేర్కొంది. ఉద్యాన పంటల్లో మామిడి, బొప్పాయి ఎక్కువగా దెబ్బతిన్నాయని వివరించింది.

60 ప్రాంతాల్లో కేంద్ర బృందం పర్యటన
కేంద్ర హోం శాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం రెండు బృందాలుగా విడిపోయి బాపట్ల, పల్నాడు, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల్లో పర్యటించింది. దాదాపు 60 ప్రాంతాల్లో పంట పొలాలు, కాలువలు, రహదారులు, ఇళ్లు, ఇతర మౌలిక వసతులకు జరిగిన నష్టాన్ని పరిశీలించింది. బాపట్ల, జమ్మలపాలెం, చీరాల, చిన్నగంజాం, పర్చూరు, నిడమర్రు, ఉంగుటూరు, చిలకలూరిపేట, గౌరిపట్నం తదితర ప్రాంతాల్లో పర్యటించింది. భీమడోలు మండలం సూరప్పగూడెంలో పంట నష్టంపై రైతులతో బృందం నేరుగా మాట్లాడింది. రావులపర్రులో డ్రైనేజీ వ్యవస్థ, వరి పంటలను పరిశీలించింది. కునకలమర్రులో కొమ్ము కాలువ, సాగునీటి వ్యవస్థను తనిఖీ చేసింది. చీరాలలో మత్స్యకారుల పడవలకు జరిగిన నష్టాన్ని, బొప్పుడిలో పక్కా ఇళ్లు, ఉద్యాన పంటలు, వ్యవసాయం, బాతుల పెంపకందారులకు జరిగిన నష్టాన్ని పరిశీలించింది. ఎడ్లపాడు--తుర్లపాడు మధ్య జలాది మీదుగా ఉన్న ఆర్ అండ్ బీ రహదారుల పరిస్థితిని కూడా అంచనా వేసింది.
1,385 కిలోమీటర్ల మేర దెబ్బతిన్న రహదారులు
రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక అంచనాల ప్రకారం మురసు తుఫాన్ కారణంగా మొత్తం రూ.2,484 కోట్ల మేర నష్టం సంభవించింది. ఇందులో రహదారులు, వ్యవసాయం, ఉద్యాన పంటలు, విద్యుత్ వ్యవస్థలు, ఇళ్లు, సాగునీటి వనరులతో పాటు పలు ఇతర రంగాలు ఉన్నాయి. తుఫాన్ కారణంగా 1,385 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయి. వీటివల్ల రూ.888 కోట్ల విలువైన రహదారులకు నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతాల్లో 220 కిలోమీటర్ల మేర 114 రహదారులు దెబ్బతిన్నాయి. వ్యవసాయ రంగంలో 1,43,617 హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, రూ.875 కోట్ల నష్టం వాటిల్లింది. మొత్తం 1,86,063 మంది రైతులు ప్రభావితమయ్యారు. ఉద్యాన పంటలకు సంబంధించి 6,756 హెక్టార్లలో పంటలు దెబ్బతినగా, రూ.337 కోట్ల నష్టం సంభవించింది. 12,605 మంది రైతులు నష్టపోయారు. సాగునీటి రంగంలో 369 వనరులు దెబ్బతినగా, 509 చోట్ల గండ్లు పడ్డాయి. విద్యుత్ రంగంలో 10,192 11 కేవీ స్తంభాలు, 6,442 ఎల్‌టీ స్తంభాలు, 1,448 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. అత్యవసర సహాయక చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.37 కోట్లు ఖర్చుపెట్టింది. తుఫాన్ ప్రభావంతో మొత్తం 3,859 ఇళ్లు దెబ్బతిన్నాయి. వీటితో పాటు వైద్య, ఆరోగ్య శాఖ, మత్స్యశాఖ, పురపాలక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా, పాఠశాలలు, పశుసంవర్ధక, చేనేత రంగాల్లోనూ నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బృందానికి సమర్పించిన నివేదికలో వివరించింది.

రాష్ట్రానికి తప్పని మరో తుఫాన్

ప్రస్తుతానికి ఇది శ్రీలంకలోని టింకోమలికి 620 కి.మీ, శ్రీ విజయ పురానికి (అండమాన్ నికోబార్ దీవులు) 680 కి.మీ, చెన్నైకి 800 కి.మీ, విశాఖపట్నానికి 960కి.మీ, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 1070 కి.మీ దూరంలో కేంద్రీకృతమైందని పేర్కొన్నారు. ఇది ఉత్తర-వాయవ్య దిశగా పయనిస్తూ రేపు దక్షిణ, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో తుపానుగా, ఎల్లుండికి ఇది పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఆ తదుపరి రెండు రోజుల్లో ఇది మరింత బలపడి వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్ తీరం వైపు పయనించే అవకాశం ఉందని వెల్లడించారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో గురు,శుక్రవారాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. కోస్తాంధ్ర తీరం వెంబడి మంగళవారం వరకు 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు , ఆతరువాత క్రమంగా పెరుగుతాయని తెలిపారు. ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

భక్తుల రద్దీతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి

ఉదయం 11:00 గంటల నుండి శ్రీ అమ్మవారి అంతరాలయ దర్శనాలను నిలుపుదల చేసి, భక్తులందరికీ ముఖమండప దర్శనం ఏర్పాటు చేశారు. ఘాట్ రోడ్డు మరియు కనకదుర్గ నగర్ వైపు నుండి విచ్చేసే వృద్ధులు, దివ్యాంగులు, చంటిబిడ్డల తల్లుల సౌకర్యార్థం బ్యాటరీ వాహనాల ద్వారా ఉచిత రవాణా సదుపాయం కల్పించడంతో పాటు క్యూలైన్లలో నిరంతరం తాగునీరు అందించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు వైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), కార్యనిర్వహణాధికారి వి.కె. శీనా నాయక్ గారు క్షేత్రస్థాయిలో సంయుక్తంగా పర్యటించి వివిధ ప్రాంతాలలో భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఈవో వి.కె. శీనా నాయక్ దుర్గా ఘాట్, క్లోక్ రూమ్స్ మరియు కేశఖండనశాలను స్వయంగా పరిశీలించి, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్, కార్యాలయ సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఉచిత ప్రసాదం, నిత్య అన్నప్రసాదం నిరంతరాయంగా అందేలా దేవస్థాన సిబ్బంది పకడ్బందీ చర్యలు చేపట్టారు.మధ్యాహ్నం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

సర్పంచ్ ఎన్నికలకు సమాయత్తం కావాలి

94 శాతం స్ట్రైక్ రేట్‌తో విజయంతో ప్రజలు తమ విశ్వాసాన్ని చాటారని అన్నారు. ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజలకు మెరుగైన వసతులు అందించడం, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు.

సర్పంచ్ ఎన్నికల్లోనూ విజయమే లక్ష్యంగా పనిచేయాలి
జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఫలితాలు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయని మంత్రి అన్నారు. అదే ఉత్సాహం, పట్టుదలతో రానున్న సర్పంచ్ ఎన్నికల్లోనూ ప్రతి గ్రామ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థి ఎవరైనా సరే, వారి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగుతూ, ప్రజలకు అందుబాటులో ఉండాలని, సర్పంచ్ ఎన్నికల్లోనూ భారీ మెజార్టీతో విజయం సాధించే దిశగా శక్తివంచన లేకుండా కృషి చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు దిశానిర్దేశం చేశారు.

నిమ్మాడ క్యాంపు కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు
జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో సాధించిన విజయోత్సాహాన్ని పంచుకునేందుకు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో నిమ్మాడ క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. గ్రామగ్రామం నుంచి వచ్చిన పార్టీ శ్రేణులు తమ ప్రాంతాల్లో సాధించిన విజయాలను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పంచుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ప్రజలు అందించిన మద్దతు, విజయంతో తమలో మరింత ఉత్సాహం నింపిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రానున్న సర్పంచ్ ఎన్నికల్లోనూ సమష్టిగా పనిచేసి విజయాలు సాధించాలని మంత్రి నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలాకి చంద్రశేఖర్ రావు, కృష్ణ, ఎల్.ఎల్. నాయుడు, ఆసిరి నాయుడు, దండాసి తదితర నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్కన్న మాదన్న గుహ ఆవరణలో కిరాతార్జున శాసన స్తంభం పరిశీలన

ఉన్న చారిత్రక కుడ్య చిత్రాలను, శిల్ప సంపదను ఆసక్తిగా సందర్శించారు. ఈ సందర్భంగా ఇంద్రకీలాద్రిపై ఉన్న ప్రాచీన 'పాశుపతాలయం'కు, ఈ కిరాతార్జున శాసన స్తంభానికి గల చారిత్రక నేపథ్యం మరియు పురాణ సంబంధం గురించి వారు అడిగి తెలుసుకున్నారు. ఇంద్రకీలాద్రి క్షేత్ర చరిత్రలో అత్యంత కీలకమైన పాశుపతాలయం విశిష్టతను, ఈ చారిత్రక ఆధారాల వివరాలను దేవాదాయ శాఖ ఉన్నత యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి వివరిస్తామని చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ), ఈవో వి.కె. శీనా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లోనూ దౌర్జన్యాలేనా?

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
పంచాయతీ ఎన్నికల్లో నామినేషన్లు వేయడానికి కూడా అభ్యర్థులకు స్వేచ్ఛ లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. అధికార పార్టీ నేతల దౌర్జన్యాలు, బెదిరింపులు, నామినేషన్ల అడ్డంకులు కొనసాగుతున్నా ఎన్నికల కమిషన్, పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్రకే పరిమితమవుతున్నాయని వైయస్ఆర్‌సీపీ నేతలు మండిపడ్డారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉన్న ఎస్ఈసీ క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అనంతరం అక్కడే మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, మనోహర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వారు ఏమన్నారంటే.. పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాలని ఎస్ఈసీ తిరుపతిలో 13, 14 జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, డీఐజీలు, ఐజీలు, డీజీపీ స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించింది. కానీ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. పల్నాడు, అన్నమయ్య, గుంటూరు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో అధికార పార్టీ నేతలు వైయస్ఆర్‌సీపీ మద్దతుదారుల నామినేషన్లను అడ్డుకుంటున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. నామినేషన్లు వేయడానికి భద్రత కల్పించాలని పదేపదే కోరినా పరిస్థితి మారలేదు. ఈ ఘటనలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సహా పూర్తి ఆధారాలతో ఎస్ఈసీకి ఫిర్యాదు చేశాం.

తెలంగాణ సాగు నీటి ప్రాజెక్టులకు సహకరించండి

సమావేశంలో కేంద్ర క్రీడా, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును +152 మీటర్ల వద్ద నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అయిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మహారాష్ట్రలో ముంపునకు అవసరమైన పరిహారం ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ సాగు నీటి అవసరాల దృష్ట్యా తుమ్మిడిహెట్టికి మహారాష్ట్రను ఒప్పించాలని ప్రధానమంత్రి మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుతో తెలంగాణలోని వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగు నీటి అవసరాలకు గ్రావిటీ ద్వారా నీటిని వినియోగించుకునే అవకాశం కలుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి మోదీకి తెలియజేశారు. డాక్టర్ ఎస్.జైపాల్‌రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), సీతమ్మ సాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్)లపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా వ్యయం చేసినా పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో తాగు నీటి ప్రయోజనాలు అందడం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పర్యావరణ అనుమతుల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చినందున ఏమాత్రం ఆలస్యం లేకుండా పర్యావరణ, ఇతర అనుమతులు ఇచ్చేలా చూడాలని పీఎం మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాస్కీ కింద తెలంగాణకు అదనంగా రూ.5,000 కోట్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 70 నుంచి 90 శాతం మేర పూర్తయిన ప్రాజెక్టులకు ఈ నిధులు వినియోగించుకుంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఈ నిధులు మంజూరు చేస్తే కొత్త ఆయకట్టుతో పాటు స్థిరీకరించిన ఆయకట్టుకు సాగు నీరు సరఫరా చేసేందుకు వీలవుతుందని తెలిపారు. ఫలితంగా రైతుల ఆదాయం, గ్రామీణ ఉపాధి అవకాశాలు, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుతుందన్నారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే కేంద్ర జల సంఘానికి (సీడబ్ల్యూసీ) సమర్పించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఈ ప్రాజెక్టుతో ఛత్తీస్‌గఢ్ లో ముంపునకు గురయ్యే భూమి, గ్రామాల వివరాలను అంచనాకు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్ఆర్ఎల్), బ్యాక్ వాటర్ స్థాయి గుర్తింపుతో కూడిన సమగ్ర సర్వేకు రూ.9.88 కోట్లు చెల్లించిన విషయాన్ని ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఛత్తీస్‌గఢ్‌కు భూ పరిహారం చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఆ రాష్ట్రం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) త్వరగా జారీ అయ్యేలా చూడాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన (పీఎంకేఎస్‌వై) కింద ఇంటిగ్రేటెడ్ సమ్మక్క సాగర్ ప్రాజెక్టు-సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.5,183 కోట్లు, మోదికుంట వాగుకు రూ.392 కోట్లు, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.171 కోట్లు, చనాకా-కొరాటా బ్యారేజీకి రూ.103 కోట్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో డిసెంబరు నెలలో నిర్వహించనున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026' ప్రారంభ, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను పీఎంకు సీఎం అందజేసి, గేమ్స్ లోగో, మస్కట్‌ల గురించి వివరించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 7,000 మందికి పైగా అత్యుత్తమ యువ క్రీడాకారులు పాల్గొననున్నారని, భవిష్యత్తులో ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు వారికి ఇదొక చక్కని వేదిక కానుందని సీఎం ప్రధానమంత్రికి తెలియజేశారు. 2002లో జాతీయ క్రీడలు, 2007లో ప్రపంచ మిలిటరీ క్రీడలను విజయవంతంగా నిర్వహించిన చరిత్ర తెలంగాణకు ఉందని పీఎంకు సీఎం తెలిపారు. తెలంగాణ వేదికగా వచ్చే డిసెంబరు 11 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్న 8వ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026' అధికారిక లోగో, మస్కట్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ఆదివారం దిల్లీలో ఆవిష్కరించారు. కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, క్రీడా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాలా దేవి పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులదే ఘనవిజయం

గ్రామస్థాయిలో కూటమి నాయకులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో ప్రజలు కూటమికి అఖండ విజయాన్ని అందించారని, అదే ప్రజాభిమానంతో రానున్న పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వైసీపీ పరిస్థితి పూర్తిగా బలహీనపడిందని, ఆ పార్టీ తరఫున పోటీ చేసేందుకు కనీసం అభ్యర్థులు కూడా ముందుకు రాని పరిస్థితి నెలకొందంటూ ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో అరాచకాలు జరుగుతున్నాయంటూ వైసీపీ చేస్తున్న ఆరోపణలను మంత్రి తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో పచ్చముఠాలు రెచ్చిపోతున్నాయని, నామినేషన్లకు ముందే పోలీసుల ద్వారా బెదిరింపులు, బైండోవర్లు చేస్తున్నారని వైసీపీ చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని పేర్కొన్నారు. ఏకగ్రీవానికి అంగీకరించకపోతే దాడులు చేస్తున్నారన్న ప్రచారంపై స్పందిస్తూ, ఇటువంటి ఆరోపణలతో ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టించడం సరికాదన్నారు. పోలీసుల అరాచకాలు, అక్రమ నిర్బంధాలు చోటుచేసుకుంటున్నాయన్న ప్రచారాన్ని కూడా మంత్రి తప్పుపట్టారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా సాగేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరైనా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్ట ప్రకారం చర్యలు కోరాలని సూచించారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రభుత్వంపై బురదజల్లడం, ప్రజల్లో గందరగోళం సృష్టించడం వైసీపీ నేతలకు తగదని హితవు పలికారు. వైసీపీ అధినేత జగన్ తన ఓటమిని అంగీకరించలేక కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని మంత్రి మండిపడ్డారు. ప్రజలు ఇప్పటికే తమ నిర్ణయాన్ని ఎన్నికల ద్వారా స్పష్టంగా వెల్లడించారని, ప్రతిపక్షాల ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని పేర్కొన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై ఎన్నికల కార్యాచరణను ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కొలిమిగుండ్ల మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదలైన పంచాయితీ ఎన్నికలు

మొదలైన పంచాయితీ ఎన్నికలు..
3) గుడ్లవల్లేరు - 22 పంచాయతీలు, 210 వార్డులు, 210 పోలింగ్ కేంద్రాలు
4) నందివాడ - 23 పంచాయతీలు, 198 వార్డులు, 198 పోలింగ్ కేంద్రాలు,
5) ఉంగుటూరు - 27 పంచాయతీలు, 242 వార్డులు, 242 పోలింగ్ కేంద్రాలు,
6) గుడివాడ - 16 పంచాయతీలు, 135 వార్డులు, 135 పోలింగ్ కేంద్రాలు.
రెండో దశలో ఎన్నికలు: గుడివాడ డివిజన్ లో జరుగుతాయి. ఈ డివిజన్ లోఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకూ నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణ ఈ నెల 24న జరుగుతుంది. అదే రోజున నిఖర జాబితా ప్రకటిస్తారు.
ఈ నెల 29న పోలింగ్ జరుగుతుంది. అదే రోజున ఓట్ల లెక్కింపు జరుగుతుంది. అనంతరం ఎన్నికల ఫలితాలు ప్రకటిస్తారు.
ఉయ్యూరు డివిజన్‌లో 8 మండలాలు వున్నాయి. ఈ మండలాల్లో 142 పంచాయతీలు వుండగా 1408 వార్డులు వుండగా, 1460 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేశారు.
ఉయ్యూరు డివిజన్ లో ఉన్న పంచాయతీలు 142:
1) పెదపారుపూడి 18 పంచాయతీలు, 160 వార్డులు, 160 పోలింగ్ కేంద్రాలు
2) కంకిపాడు - 20 పంచాయతీలు, 212 వార్డులు, 228 పోలింగ్ కేంద్రాలు
3) మొవ్వ - 21 పంచాయతీలు, 214 వార్డులు, 214 పోలింగ్ కేంద్రాలు
4) పామర్రు - 25 పంచాయతీలు, 276 వార్డులు, 246 పోలింగ్ కేంద్రాలు
5) పమిడిముక్కల - 25 పంచాయతీలు, 242 వార్డులు, 242 పోలింగ్ కేంద్రాలు
6) పెనమలూరు - 6 పంచాయతీలు, 80 వార్డులు, 96 పోలింగ్ కేంద్రాలు
7) తోట్లవల్లూరు - 16 పంచాయతీలు, 154వార్డులు, 154 పోలింగ్ కేంద్రాలు
8) ఉయ్యూరు - 11 పంచాయతీలు, 120 వార్డులు, 120 పోలింగ్ కేంద్రాలు
మూడవ దశ ఎన్నికలు: బందరు డివిజనులో వున్న 12 మండలాల్లోని 213 పంచాయతీల్లో నామినేషన్ల స్వీకరణ ఈ నెల 21న మొదలై 23వ తేదీకి ముగుస్తుంది. నామినేషన్ల ఉపసంహరణ 27న ముగుస్తుంది. అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. డిశంబరు 2వ తేదీన పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు జరిగి విజేతల ఫలితాలు వెల్లడిస్తారు.
బందరు డివిజన్ లో 12 మండలాల్లో 213 పంచాయతీలు వుండగా 2068 వార్డులు వున్నాయి. ఇందుకోసం 2122 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అవనిగడ్డ మండలంలో 10 పంచాయతీలకు 104 వార్డులు వుండగా, 124 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట

ప్రజాభూమి
ఎన్టీఆర్, కృష్ణా
3
సోమవారం 16 నవంబర్ 2026

రహదారులపై ఆక్రమణలు.. స్తంభిస్తున్న ట్రాఫిక్

- భక్తులకు తప్పని అవస్థలు
- ట్రాఫిక్కు.. నడకలోనే దేవుడు కనిపిస్తున్నాడు అయ్యా అంటున్న భక్తులు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం

ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు అనేక ప్రాంతాలలో కోరిన కోర్కెలు తీర్చే విలువేల్పుగా ప్రసిద్ధిగాంచిన మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేయు భక్తులకు కిలోమీటర్లు కొద్దీ నడచి రావాల్స రావడంతో నడక మార్గంలోని దేవుడు కనిపిస్తున్నాడయ్యా అంటూ భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోపిదేవి లో జాతీయ రహదారి వద్ద ఏర్పాటుచేసిన ఆర్చ్ నుండి ఆర్చి వరకు... దేవస్థానం సమీపంలో డ్రైనేజీ దాటి ఆక్రమణలు విపరీతంగా



పెరిగిపోవడంతో భక్తుల వాహనాలు ఇతర వాహనాలతో గంటలకొద్దీ ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

దేవస్థానానికి వచ్చిన భక్తులు నిలబడేందుకు అవకాశం కూడా లేకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమణలు తొలగించాల్సిన పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం భక్తులను మాత్రం కిలోమీటర్ల కొద్దీ నడిపించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అంటూ తీవ్ర స్థాయిలో ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

మోపిదేవి ప్రధాన కోడలీ లో డ్రైన్ దాటి వచ్చిన ఆక్రమణలు తొలగించినట్లయితే భక్తులు వాహనాలు దిగి ఎక్కేందుకు అనువుగా ఉంటుందని పలువురు చెబుతున్నారు. ఇప్పటికైనా మోపిదేవి లో డ్రైన్ దాటి వచ్చిన ఆక్రమణలన్నింటిని తొలగించి భక్తులకు మరింత సౌకర్యములు కల్పించే దిశగా అధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



ఉద్యోగుల సంక్షేమానికి

ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేశాం
- ఇన్సూరెన్స్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్ నేతల సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం

ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ చిత్తశుద్ధితో పని చేస్తూనే ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ యూనియన్, ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ ప్రతినిధులు కలిశారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. సీపీఎస్ రద్దు కోసం దశాబ్ద కాలంగా ఉద్యోగులు పోరాటం చేస్తున్నారు. వారి అభ్యర్థన మేరకు రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేసింది. గతంలో కొంత మంది హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక చేతులెత్తేశారు. తెలియక హామీలిచ్చామంటూ మాట మార్చారు. కానీ మేము అలా కాదు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉద్యోగులకు న్యాయం చేశాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఉద్యోగులకు అండగా నిలిచే లక్ష్యంతో సీపీఎస్ రద్దు చేవాం. ఇప్పుడు ఇన్సూరెన్స్ కంపెనీల్లో కూడా ఓపీఎస్ అమలు కావాల్సిన అవసరం ఎంది. రిక్రూట్ మెంట్, జాయినింగ్స్ ఆలస్యం కారణంగా.. కొంత జాప్యమవుతోంది. అయినప్పటికీ.. అందరికీ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంది. మన రాష్ట్రంలో ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉంది. అందరూ కలిసి సమిష్టిగా రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలనే తపనతో పని చేస్తున్నాం. తాజాగా విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సమ్మిట్‌లో రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. గతంలో వచ్చిన పెట్టుబడుల్లో ఏకంగా 76 శాతం గ్రౌండ్ అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా యువతకు 25 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు ఆకర్షించడం లక్ష్యంగా ప్రత్యేక చట్టాలు తీసుకొచ్చాం. గతంలో ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళ్తే.. ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళ్తున్నాం. పెట్టుబడులతో వచ్చే వారికి కూడా భద్రత కల్పించే లక్ష్యంతో చట్టం రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఇండస్ట్రీస్ కి ఇవ్వాల్సినటువంటి ఇన్సెంటివ్స్ కూడా ఎస్క్రో అకౌంట్ పెట్టి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రణాళికలు రచిస్తున్నాం. నారా చంద్రబాబు నాయుడు లాంటి విజనరీ కారణంగానే ఇంతటి విజయాన్ని సాధించగలుగుతున్నాం. అన్ని రంగాల్లో సమస్యల్ని పరిష్కరించుకుంటూ అభివృద్ధి బాటలో అడుగులు వేస్తున్నాం. త్వరలోనే ఎల్.ఐ.సి సమస్య కూడా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి వారి ద్వారా కేంద్రంలో చర్చించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు.

అన్నదానం కోసం విరాళం అందజేత

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం గాదె చక్రధర్ శ్రీలక్ష్మి శ్రీ స్వామి వారి దేవస్థానంనకు అన్నదానం నిమిత్తం రూ.10,116/-లు సమర్పించి యున్నారు. ఈమేరకు కార్యనిర్వ హణాధికారి రాపాక శ్రీనివాస రావు మరియు ఆలయ చైర్మన్ మీసాల రామచంద్ర రావు మరియు ట్రస్ట్ బోర్డు సభ్యులు తెలిపారు.



గ్రంథాలు చరిత్రకు ప్రత్యక్ష సాక్ష్యాలు

- పుస్తక పఠనంతో విజ్ఞానం, అవగాహన పెంపొందుతాయి



ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట

గ్రంథాలు చారిత్రాత్మక విషయాలకు ప్రత్యక్ష సాక్ష్యాలని రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి, గ్రంథాలయ అధికారి ఎస్. అరుణ్ కుమార్ అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం కొత్తపేట ద్వితీయ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రలో చోటుచేసుకున్న అనేక ముఖ్యమైన సంఘటనలు పుస్తకాల రూపంలో నిక్షిప్తమై ఉన్నాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా మనకు తెలియని ఎన్నో విషయాలపై అవగాహన పెంపొందించుకోవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గ్రంథపాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ఏడిద సత్తిరాజు, పాఠకులు కాండ్రేగుల గంగరాజు, నిమ్మల రామకృష్ణ, కోనాల స్పందన తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుల ఎంపికపై

వైఎస్సార్‌సీపీ కసరత్తు ముమ్మరం!

- రేఖపల్లిలో కార్యకర్తలతో మండల నాయకుల సమాలోచనలు.. స్థానిక పరిస్థితులు, ప్రజాభిప్రాయాలపై చర్చ





ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.

వి.ఆర్.పురం మండలంలోని రేఖపల్లి పంచాయతీ పరిధిలో రాజకీయ సందడి నెలకొంది. గ్రామంలో వార్డు సభ్యుల ఎంపికపై వైఎస్సార్‌సీపీ నాయకులు కసరత్తు ప్రారంభించారు. ఇందులో భాగంగా రేఖపల్లి గ్రామంలో మండల నాయకులు పార్టీ కార్యకర్తలతో సమావేశమై వార్డు సభ్యుల ఎంపికపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ వార్డులకు సంబంధించి ఆశావహుల వివరాలు, స్థానికంగా వారికి ఉన్న ప్రజాదరణ, పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తల సేవలు, గ్రామంలో రాజకీయ పరిస్థితులపై నాయకులు ఆరా తీశారు. వార్డు సభ్యులుగా ఎవరిని ఎంపిక చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారనే అంశంపై కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత కల్పించే దిశగా నాయకులు చర్చలు జరిపారు. ప్రజల సమస్యలపై అవగాహన కలిగి, గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే నాయకులను ముందుకు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. స్థానిక కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వార్డుల వారీగా అభ్యర్థుల ఎంపికపై చర్చలు కొనసాగించారు. గ్రామస్థాయిలో పార్టీ శ్రేణుల మధ్య ఐక్యత, సమన్వయం పెంపొందించుకోవడంతో పాటు రానున్న స్థానిక రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని నాయకులు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





నోబుల్ చర్చిలో ఘనంగా హార్వెస్ట్ ఫెస్టివల్

- వేడుకల్లో పాల్గొన్న నగర ప్రథమ పౌరురాలు అబ్దుల్ అబీదా

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నంలోని నోబుల్ చర్చిలో ఆదివారం నిర్వహించిన హార్వెస్ట్ ఫెస్టివల్ వేడుకల్లో నగర ప్రథమ పౌరురాలు, మేయర్ అబ్దుల్ అబీదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు ఆమెకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ జనసేన కార్పొరేటర్ కోటి రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బొమ్మిడి శ్రీరాములు, చర్చి నిర్వాహకులు పండు తదితరులు పాల్గొన్నారు. పంటల సమృద్ధికి, దేవుని ఆశీర్వాదాలకు కృతజ్ఞతలు తెలిపే హార్వెస్ట్ ఫెస్టివల్ సందర్భంగా చర్చి ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకలు మతసామరస్యం, పరస్పర సోదరభావానికి ప్రతీకగా నిలిచాయి.

చలమలశెట్టి గోపాల్ కుటుంబ సభ్యులకు మంత్రి పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం

దీపావళి పండుగ రోజున చలమలశెట్టి గోపాల్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం గోపాల్ కుటుంబ సభ్యులను రాష్ట్ర ఎక్సైజ్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ , మేయర్ డా. హసీం బేగ్ తో కలిసి పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది.

చిలంకుర్తి సుబ్రమణ్యంకు మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం

అనారోగ్య పరిస్థితులతో తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిలంకుర్తి సుబ్రమణ్యం ని ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్, మైన్స్ అండ్ జియాలజీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ గారు, మేయర్ డా. హసీం బెగ్ ఇతర నాయకులతో కలిసి పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది.

అగ్నిప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధం

- రూ.2.50 లక్షల విలువైన కేబుల్ సామగ్రి అగ్నికి ఆహుతి.. బాధితులకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సాయం



ప్రజాభూమి ప్రతినిధి అడ్డతీగల

పోలవరం జిల్లా అడ్డతీగల మండలం గోండోలు గ్రామంలో ఆదివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన యాదల సరోజిని, నాగేశ్వరరావు దంపతుల తాటాకు ఇల్లు అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పూర్తిగా దగ్ధమైంది. సరోజిని చర్చికి వెళ్లిన సమయంలో ఇంటి నుంచి ఒక్కసారిగా మంటలు రావడాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో నిల్వ ఉంచిన కేబుల్ పనులకు సంబంధించిన సామగ్రి సైతం అగ్నికి ఆహుతైంది. సుమారు రూ.2.50 లక్షల విలువైన సామగ్రి నష్టం వాటిల్లినట్లు నాగేశ్వరరావు తెలిపారు. స్థానికంగా కేబుల్ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న తనకు ఈ ప్రమాదం తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇల్లు కాలిపోవడంతో ఇద్దరు ఆడపిల్లలతో కలిసి ఎక్కడ నివసించాలో తెలియక సరోజిని కన్నీరుమున్నీరయ్యారు. కట్టుబట్టలతో మిగిలిపోయిన తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకుంటున్నారు.విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి హుటాహుటిన గోండోలు గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దగ్ధమైన ఇంటిని పరిశీలించి సరోజినికి ధైర్యం చెప్పారు. తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, వస్త్రాలతో పాటు కొంత ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులతో మాట్లాడి బాధిత కుటుంబానికి నిబంధనల ప్రకారం అందాల్సిన ప్రభుత్వ సహాయాన్ని తక్షణమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల తెలుగు యువత అధ్యక్షుడు సాకేటి రాజా, బాతు శ్రావణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వేమగిరి అర్జున్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.సామాజిక కోణం: అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన నిరుపేద కుటుంబానికి తక్షణ గృహ సహాయం, జీవనోపాధి పునరుద్ధరణతో పాటు పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మచిలీపట్నం రైల్వేస్టేషన్లో లిఫ్ట్ నిర్మాణం

- ఎంపీ కృషికి అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం

ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో ఎట్టకేలకు లిఫ్ట్ పనులు అత్యంత వేగంగా జరుగుతున్నందుకు మచిలీపట్నం ప్రజలు రైల్వే ప్రయాణికులు తరపున పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరికి మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ ధన్యవాదాలు తెలియజేశారు. ఎంతో కాలంగా వృద్ధులకు మహిళలకు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు లిఫ్ట్ అవసరాలు గురించి వచ్చిన విజ్ఞప్తిలను స్పందించి రైల్వే శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి లిఫ్ట్ నిర్మాణం చేస్తున్నందుకు ఎంపీకి బాలాజీ అభినందనలు తెలియజేశారు. అదే విధంగా నూతన రైల్వేస్టేషన్లో ప్రయాణికులు కూర్చోవడానికి వీలుగా సుమారు 200 ప్రత్యేక స్టీలు సీటులను ఏర్పాటు చేయడం దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఒక బ్రిడ్జిని ఏర్పాటు చేయటం పనులన్నీ అత్యంత వేగవంతంగా జరగటం పట్ల రైల్వే



ప్రయాణికులు హర్ష వ్యక్తం చేస్తున్నారని బాలాజీ తెలియజేశారు. రైల్వే స్టేషన్ ప్లాట్ఫారాలు క్లీనింగ్ కోసం ప్రత్యేకమైన చిన్న సైజు మిషన్లను తీసుకువచ్చి చేయటం చేసిన అభివృద్ధికి ఉదాహరణ అని బాలాజీ అన్నారు. మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు ఏర్పాటు చేయటం, మచిలీపట్నం విజయవాడ మధ్య ప్రతి 2 గంటలకు సింగల్ స్టాప్ రైలు ఏర్పాటు చేయడం జరగాలని బాలాజీ ఎంపీ కి విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం నుండి సుధీర ప్రాంతాలకు ఉన్న



ధర్మవరం, యశ్వంతపూర్ రైల్ లో సగం ప్రయాణం అయిన తర్వాత వాష్ రూమ్ లో నీళ్లు రాకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దానిపై కూడా స్పందించాలని బాలాజీ ఎంపీ ని కోరారు. సాయిబాబా గుడి వద్ద ఉన్న రైల్వే రిజర్వేషన్ కౌంటర్ ను పునరుద్ధరించాలని మచిలీపట్నం రైల్వే స్టేషన్లో క్యాంటీన్ ఏర్పాటు కూడా కూడా బాలాజీ విజ్ఞప్తి చేశారు

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

సోమవారం 16 నవంబర్ 2026



ఎపి గిరిజన సంఘం ఆధ్వర్యంలో బిరసముండా జయంతి

ప్రజాభూమి,బుట్టాయగూడెం

ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివాసి పోరాటయోధుడు బిరసముండా151వ జయంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక ఆదివాసి విజ్ఞాన కేంద్రం వద్ద ఆదివారం బిరసముండా చిత్రపటానికి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు తెల్లం రామకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెల్లం రామకృష్ణ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు నాగేశ్వరావు. సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ ఆదివాసి యోధుడు బిరసముండా ఏజెన్సీ ప్రాంతంలోని జమీన్ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఆదివాసి ప్రాంతంలోని భూస్వాములకి, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివాసి అస్తిత్వం కోసం పోరాటం నిర్వహించిన బిరసముండా గొప్ప ఆదివాసి యోధుడన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న భూములు, అడవులు, కొండలు, గుట్టలన్నీ ఆదివాసులకే దక్కాలని పోరాటం చేయటంతో బ్రిటిష్ ప్రభుత్వం బెరస ముండాని అరెస్టు చేయటం జరిగిందని అన్నారు. 25 ఏళ్ల వయసులోనే గిరిజనుల కోసం వాళ్ళ హక్కుల కోసం ఆదివాసి అస్తిత్వం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కారం ముత్యాలరావు. బాలాజీ. జోడి చంద్రరావు. పాయం. అక్కమ్మ, రాధ, తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు బ్యాలెట్ బాక్సులు సిద్ధం

- స్పెషల్ ఆఫీసర్ సాయిబుచ్చారావు



ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సులు ఏలూరు జిల్లా కేంద్రం నుంచి మండలానికి వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి సాయిబుచ్చారావు అన్నారు. 135 బాక్సులు వచ్చాయని 12 పంచాయతీలలో 122 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వాటిని డిప్యూటీ ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్, రతన్ కుమారి ఆధ్వర్యంలో వాటిని పరిశీలించి మండల పరిషత్ కార్యాలయంలోని ప్రత్యేక గదిలో భద్రపరిచినట్లు చెప్పారు.

పాలకొల్లు పురపోరు రసవత్తరం

- కూటమి పార్టీ టీడీపీ అభ్యర్థులే పోటా పోటీ నామినేషన్లకు సిద్ధం





ప్రజాభూమి ప్రతినిధి పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు పురపోరు రసవత్తరం గా మారనుంది. దీనికి కారణం కూటమిలోని ప్రధాన పార్టీ తెలుగుదేశం పార్టీలోనే ఒకరు మ్యాండేడ్తోను, మరొకరు ఇండిపెండెంట్ గాను తలపడే అవకాశం కనిపిస్తోంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మున్సిపల్ కూటమి చైర్పర్సన్ అభ్యర్థినిగా పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షుడు గండేటి వెంకటేశ్వరరావు(జి వి) సతీమణి ఆబోతుల ఉషారాణి పేరును ఖరారు చేస్తూ మంత్రి నిమ్మల రామానాయుడు నిర్ణయించినట్లు తెలిసింది. ఉషారాణి ఉపాధ్యాయురాలుగా పాలకొల్లు మండలం ఆగర్రు లో పనిచేస్తున్నప్పటికీ రిజైన్ చేయించి నట్లు తెలిసింది.19 83 నుంచి టిడిపిలో సేవలందిస్తూ, మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడిగా సేవలందించిన తూర్పు కాపు సామాజిక వర్గానికి చెందిన జీవి సతీమణికి చైర్పర్సన్ అభ్యర్థిని గా మంత్రి నిమ్మల నిర్ణయించినట్లు సమాచారం. అయితే అదే పార్టీ లోటిడిపి ఆవిర్భావం నుంచి కూడా తూర్పు కాపు సామాజిక వర్గంకే చెందిన కర్నెన గౌరు నాయుడు జిల్లా బీసీ టీడీపీ అధ్యక్షుడిగా సేవలందిస్తుండగా, ఆయన సతీమణి రోజారమణి కూడా టిడిపిలో కౌన్సిలర్ స్థాయి నుంచి వైస్ చైర్ పర్సన్ గా సేవలందించారు. ప్రస్తుతం రాష్ట్ర టిడిపి మహిళ ఉపాధ్యక్షురాలు గా కూడా సేవలందిస్తున్నారు. ఈసారి చైర్ పర్సన్ అభ్యర్థి అవకాశం కూటమి పార్టీ నుండి తమకే వస్తుందని ఆశించినప్పటికీ ఆశాభంగం కలగడంతో మనస్థాపనకు గురై రోజా రమణి గౌరు నాయుడు ఇండిపెండెంట్గా చైర్పర్సన్ పదవికి పోటీ చేయాలని నిర్ణయించి నట్లు తెల్సింది.నామినేషన్ వేయకుండానే శనివారం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు కూడా.చైర్పర్సన్ అభ్యర్థినిగా కూ టమి తరపున మండేట్ వస్తే సైకిల్ గుర్తుకేయాలని, లేనిపక్షంలో మాండేట్టు రాకపోతే కనుక ఇండిపెండెంట్గా చైర్ పర్సన్ గా గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ఇద్దరూ కూడా రెండో రోజు నాటికి నామినేషన్ వేయలేదు. ఈలోగా ఐవిఆర్ కాల్స్ ద్వారా కూడా ఎంక్వయిరీ పెట్టారు. డైలమాలో పడ్డ టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు: టిడిపిలో అభ్యర్థులు ఒకరు మేండెడ్ తోను, మరొక ఇండిపెండెంట్ గాను ప్రచారం కొనసాగిస్తే ఎటువైపు వెళ్ళాలో తెలియని స్థితిలో టిడిపి జనసేన బిజెపి కార్యకర్తలు డోలాయనంలో పడ్డట్టు సమాచారం. ఐ వి ఆర్ కాల్స్ బట్టి ఏవైనా నిర్ణయాలు తీసుకుంటారా లేకఅధిష్టానం రోజా రమణి,గౌరు నాయుడు లకు నచ్చజెప్పి ఉపసంహరించేలా చేస్తారా, ఏ విషయం తెలే వరకు వరకు మవునం గా ఉండడం బెటర్ అని కూటమి కార్యకర్తలు అనుకుంటున్నట్లు కూడా ప్రచారం. అయితే బంగారు చెరువుగట్టుకు చెందిన కొందరైతే బాహాబాటంగా రోజా రమణి గౌరు నాయుడుకి తమ మద్దతు ఉంటుందని చెప్పడం విశేషం.

వైసీపీనుంచి మాజీ కౌన్సిలర్ పోటీకి సిద్ధం:

ఈసారి పాలకొల్లు పురపాలక సంఘం చైర్ పర్సన్ పదవి బీసీ మహిళకు రావడంతెల్సిందే. దీంతో వైసీపీ నుంచి కూడా తూర్పు కాపు సామాజిక వర్గం కు చెందిన మాజీ కౌన్సిలర్ చెందక ఉమా శైలజ పోటీకి సిద్ధమైనట్లు తెలిసింది. అదేవిధంగా ముస్లిం సామాజిక వర్గం కు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి షేక్ అమీనా పోటీపడను న్నట్లు తెలిసింది. ఈ లెక్కన పాలకొల్లు పురపాలక సంఘం చైర్ పర్సన్ పదవికి త్రిముఖ పోటీ జరుగుతుందా లేక చతుర్ముఖ పోటీ జరుగుతుందా అనేది వేచి చూడాల్సిందే మరి.ఏది ఏమైనప్పటికి 120 ఏళ్ళ చరిత్ర కలిగిన పాలకొల్లు పురపాలక సంఘానికి ఈసారి స్పెషల్ గ్రేడ్ రావడం, ప్రప్రథమంగా బీసీ మహిళ కు చైర్పర్సన్ పీఠం దక్కడం విశేషం.

ఏలూరు జిల్లా బిజెపి కార్యాలయంలో బిర్సా ముండా జయంతి కార్యక్రమం

ప్రజాభూమి బ్యూరో ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం నందు భగవాన్ బిర్సా ముండా 151 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు గారపాటి తపన చౌదరి, జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్ పాలుగున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ 15-11-1875 లో జన్మించిన బిర్సా ముండా 151 జరుపుకోవటం ఎంతో ఆనందదాయకం గా ఉందని కొనియాడారు. ఈ దేశంలో మన సంస్కృతి, మన భూమి, మన సంప్రదాయం వుండాలనే నినాదం తో గిరిజన హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, బిర్సా ముండా కాలం 1900 తరువాత చోటానాగ్పూర్ టెనెన్సీ చట్టం 1908 అమలు చేసారని, జన జాతీయ గౌరవ దీవస్ గా 2021 లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అలాగే రాంచి విమానాశ్రయం కి బిర్సా ముండా పేరు పెట్టారని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ఏలూరు. నగర కార్పొరేటర్లు అనీల్ ఆచార్య, కూచిపూడి సంధ్య, గాది రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి చైతన్య, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఖమ్రుద్దీన్, జిల్లా మీడియా కన్వీనర్ బాడిత నారాయణ,చేకూరి గణపతి,మహిళా. మోర్చా అధ్యక్షురాలు కుసుమ కూమరి,అగ్రహారపు వెంకటేశ్వరరావు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో



వివిధ నాయకులు పాలుగున్నారు.

నాటుకోడిని తలదన్నే నల్లకోడి

- షుగర్ ఉన్నవారికి వరం
- కజీ ధరతో 2 కేజీలు మేక మాంసం సమానం

ప్రజాభూమి ప్రతినిధి పెదపాడు

కడక్నాథ్ కోడి, సాధారణంగా నల్లకోడి అని పిలిచే ఈ ప్రత్యేక జాతి కోడి మాంసం అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఇది రుచిలో దేశీ కోడి కంటే చాలా మంచిది, ఇంకా చూడటానికి కొంచెం నల్లగా కనిపించినా దాని పోషక విలువలు చాలా ఎక్కువని నిపుణులు చెబుతున్నారు.ఈ కోడి మాంసం బీపీ, షుగర్ వంటి అనేక వ్యాధులను నియంత్రించడంలో సహాయపడుతుందని నిపుణుల కథనం. కడక్నాథ్ కోడి తన ప్రత్యేక రుచి, అపారమైన ఆరోగ్య ప్రయోజనాలతో ఇటీవల చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఇప్పుడు కనిపించడానికి నల్లగా ఉన్నప్పటికీ, దాని రుచి అద్భుతంగా ఉంటుందని డైటీషియన్లు చెబుతున్నారు. ఈ అరుదైన అడవి జాతి కోళ్లను మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా తీసుకువచ్చి పెంచి విక్రయిస్తుంటారు. కరోనా సమయంలో కూడా దీని ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఈ కడక్నాథ్ కోడి మాంసం అనేక ఆరోగ్య సమస్యల నివారణలో హెల్ప్ చేస్తుంది. బీపీ, షుగర్ వంటి వ్యాధులతో బాధపడే వారికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కానవస్తుంది. మానవుని శరీరంలో నరాల బలహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే, దీనిలో కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఇతర కోళ్లతో పోలిస్తే ఇది చాలా తక్కువ అని నిపుణులు అంటున్నారు.కడక్నాథ్ మాంసంలో ప్రోటీన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇతర కోడి జాతులతో పోలిస్తే తక్కువ కొవ్వు ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక. ఇంకా దీనిలోని యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. ఇంకా రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు, మేలు చేసే ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి శక్తిని అందించి అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయని నిపుణులు చెబుతున్నారు.కడక్నాథ్ కోడిని సాధారణ చికెన్ మాదిరిగానే వండుకోవచ్చు, అయితే నాటుకోడి వంటకాల్లాగే దీనిని రెడీ చేయాలి. ధర కొంచెం ఎక్కువగా ఉన్నప్పటికీ, దీని వలన లభించే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులు దీనిని ఎంతగానో ఇష్టపడతారు. కేజీ కడక్నాథ్ కోడి మాంసం రూ 1200 నుంచి రూ 1500 రూపాయల వరకు ధర పలుకుతుంది.

ఐటిడిఎ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సాముండా జయంతి

ప్రజాభూమి, బుట్టాయగూడెం

మండలంలోని కోట రామచంద్రపురం సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కె. రాములు నాయక్ భగవాన్ బిర్సా ముండా 151వ జయంతిని జనజాతీయ గౌరవ దివస్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భగవాన్ బిర్సా ముండా విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ, బిర్సా ముండా గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉల్గులాన్ (మహా తిరుగుబాటు) ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. గిరిజనుల భూమి, అటవీ సంపద, సహజ వనరులపై వారి హక్కులను కాపాడేందుకు విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. గిరిజన యువత భగవాన్ బిర్సా ముండా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్య, ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ముందుకు సాగాలని, తమ సంస్కృతి, సంప్రదాయాలు, భాషా వైవిధ్యాన్ని కాపాడుకోవాలని



పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. గిరిజనుల సమగ్ర అభివృద్ధి, విద్యాభివృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదలకు ఐ.టి.డి.ఎ. ద్వారా వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.టి.డి.ఏ. కె.ఆర్.పురం, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని భగవాన్ బిర్సా ముండాకు ఘన నివాళులు అర్పించారు.



ఆదివాసీ యూనియన్ ఆధ్వర్యంలో బిర్సా ముండాకు నివాళులు

ప్రజాభూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

పాముల వారి గూడెం గ్రామంలో బిర్సా ముండా 151 వ జయంతి సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన ఆదివాసీ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జీలుగుమిల్లి మండల అధ్యక్షులు కూరం ప్రసాద్. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశ స్వాతంత్రం కోసం గిరిజనుల హక్కుల కోసం బ్రిటిషర్లకు ఎదురు తిరిగి పోరాడిన తిరుగుబాటు విప్లవ ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని ఆయన ఆశయాలను త్యాగాలను స్మరించుకొని గ్రామ యువతకు గ్రామస్తులకు బిర్సా ముండా జీవిత విశేషాలు వివరించారు. ఈ కార్యక్రమంలో గంగన్నగూడెం, పాములవారిగూడెం గ్రామానికి చెందిన ఉపా ద్యాయులు కోర్సా రాజు, కుంజ సుబ్బారావు, కుమ్మరి యేసు, సోయం కోటేశ్వరరావు,కణితి రమణ, సోయం చక్రవర్తి, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామస్థులు గుజ్జు రాంబాబు, నూపా ఉదయ్,సవలం దిలీప్ యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ

- 22 గ్రామ పంచాయతీలకు 7 నామినేషన్ కేంద్రాల ఏర్పాటు

ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల



అడ్డతీగల మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీలకు సంబంధించి మొత్తం ఏడు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఏ.వి.వి. కుమార్ తెలిపారు.ఆదివారం తొలిరోజు కోనలోవ, భీముడుపాకల, దొరమామిడి గ్రామ పంచాయతీల నుంచి సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆయన వెల్లడించారు. సోమ, మంగళవారాల్లో కూడా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

జగదాంబ గుడి వద్ద పెద్దపులి కదలికలు!

- సీసీ కెమెరాలు పెద్దపులి కదలికలు!
- జిల్లెల్ల గూడెంలో రెండు రోజులు మఖం!
- తీవ్ర భయాందోళనలో గ్రామస్తులు!
- పులి మెడలో ట్రాకర్ పనిచేయడం లేదు!
- చుట్టం చూపుగా వస్తున్న ఫారెస్ట్ అధికారులు!
- ఇప్పటివరకు 86 జంతువులహతం!

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి

పెద్దపులి సంచారంతో జీలుగుమిల్లి మండలంలోని గిరిజనులు, గ్రామస్తులు తీవ్ర భయాందోళనలో మునిగితేలుతున్నారు. సాక్షాత్తు జంగారెడ్డిగూడెం హైదరాబాదు ప్రధాన రహదారిలోని జగదాంబ అమ్మవారి ఆలయం వద్ద శనివారం రాత్రి పెద్దపులి సంచారం సీసీ కెమెరాలు నిక్షిప్తమై ఉంది. జీలుగుమిల్లి నుండి పాలచర్ల రాజవరం వెళ్లి రహదారిలో కారుకు అడ్డంగా ఉండడంతో వాహనదారులు భయాందోళనకు గురయ్యారు. తమ ఫోన్ లో దృశ్యాలను బంధించారు. ప్రస్తుతం పాలచర్ల పరిసర ప్రాంతంలోని దట్టమైన అడవి ప్రాంతంలో ఉందని చెప్పుకోవడమే తప్ప? ఖచ్చితమైన సమాచారం లేదు. పులుకున్న ట్రాకర్ కూడా పని చేయకపోవడంతో పరిసర ప్రాంత ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. గత డిసెంబర్ నుండి మూడు జిల్లాల ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్న ఫారెస్ట్ అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఉన్నారు. అదిగో బంధిస్తున్నం ఇదిగో బంధిస్తున్నాం, పూణే నుండి ప్రత్యేక బృందం వస్తుందని చెపుతున్నారు తప్ప చర్యలు మాత్రం శూన్యం. అదే ఎటు వెళ్తే అటు దాని వెనక తిరగడమే తప్ప పట్టించుకున్న పాపం లేదని ప్రజలు బాబుతున్నారు. రాత్రులంతా మకాం వేస్తుంది అడవి ప్రాంతంలో తెల్లారిన తర్వాత సార్ వారిలో వస్తారు



చూస్తారు. వ్యవసాయదారులు, పశువులు కాపర్లు, ప్రజలు మాత్రం భయభ్రాంతులతో వణికి పోతున్నారు. ఇప్పటి వరకు 86 పశువులు మాత్రం వధించినట్లు రికార్డులు చెప్తున్నాయి అని అన్నారు. అది ఎటు నుంచి వచ్చిందో అటు వెళ్లి పోతుంది అంటూ ఫారెస్ట్ అధికారి చెప్తున్నారు. అత్యాధునిక పరికరాలు కలిగి, వృత్తి నైపుణ్యం కలిగిన అధికారులు ఉండి ఏమీ చేయలేకపోవడంతో ప్రజలు అసహ్యించుకునే పరిస్థితి నెలకొంది. పులి కనిపిస్తే సమాచారం ఇవ్వండి, పాదముద్రి కలు కనిపిస్తే చెప్పండి అంటూ సమాచారం అందిస్తారు. గ్రామాలలో టామ్ టైం వేయండి, ప్రజలు మాత్రం అప్రమత్తంగా ఉండండి అంటూ ఫారెస్ట్ అధికారులు చేతులు దులుపు కుంటున్నారు. సంవత్స రం పాటు మూడు జిల్లాలను వణికిస్తున్న అటు ప్రభుత్వం గానీ, ఇటు రాజకీయ నాయకులు గాని, ప్రజలను పట్టించు కునే పాపను పోలేదు. ఇదేనా ప్రభుత్వం అంటూ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఈ జిల్లా నుంచి ఆ జిల్లాకెళ్తే ఊపిరి పీల్చుకోవడం, ఆ జిల్లా నుంచి ఇంకో జిల్లాకి వెళ్తే వాళ్ళు ఊపిరి పీల్చుకోవడం తప్ప బంధించే ఏర్పాట్లు మాత్రమే శూన్యం. పులునిబంధించి మూడు జిల్లాల ప్రజలకు మనశ్శాంతి కల్పించాలని ముక్తకంఠంతో ప్రజలు వేడుకుంటున్నారు.





ప్రజాభూమి
కోనసీమ
5
సోమవారం 16 నవంబర్ 2026

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దేవాలయాలు ప్రతీకలు

- రామాలయం శంకుస్థాపనలో మంత్రి తండ్రి సత్యం


ప్రజాభూమి ప్రతినిధి,కాజులూరు.

కాజులూరు మండలం చేదువాడ గ్రామంలో శ్రీరామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న రామాలయానికి వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ వైభవంగా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సత్యం ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి శేషారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు దేవాలయాలు ప్రతీకలని అన్నారు. దేవాలయాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించే పవిత్ర కేంద్రాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఆధ్యాత్మికత ఎంతో అవసరమని, భగవంతుని పట్ల భక్తి, విశ్వాసం మనిషికి మానసిక ప్రశాంతతను, ధైర్యాన్ని అందిస్తాయని తెలిపారు. గ్రామస్తులందరూ ఐకమత్యంతో ముందుకు వచ్చి రామాలయ నిర్మాణంలో భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి శేషారావు మాట్లాడుతూ.. శ్రీరాముడు ధర్మానికి, సత్యానికి, ఆదర్శ పాలనకు ప్రతీక అని అన్నారు. శ్రీరాముని జీవితంలోని విలువలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ఆయన చూపిన ధర్మమార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామంలో రామాలయ నిర్మాణం చేపట్టడం ఎంతో సంతోషకరమైన









విషయమని, ఆలయం నిర్మాణం పూర్తయిన అనంతరం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధికి గ్రామస్తులు, భక్తులు కలిసికట్టుగా సహకరించాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక జీవనం మనిషిలో మంచి ఆలోచనలు, క్రమశిక్షణ, మానవతా విలువలను పెంపొందిస్తుందని అన్నారు. దేవాలయాలు తరతరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించే కేంద్రాలని, గ్రామంలో రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తయి భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల ఎంపీపీ అభ్యర్థి చందాల ఆదినారాయణ, కోట తాతబ్బాయి, జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, చేదువాడ ఎంపీటీసీ ఇందుర్తి శ్రీనివాస్, కాజులూరు ఎంపీటీసీలు సూడిశెట్టి శ్రీనివాస్, వాసంశెట్టి సూరిబాబు, చేదువాడ గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షులు పెంకె విష్ణుమూర్తి, కాజులూరు మండలం బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ గుబ్బల నాగేంద్ర కుమార్, ఏఎంసీ డైరెక్టర్ రెడ్డి శేషగిరిరావు, కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు

నూజివీడు మండలము అన్నవరం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో బాలలదినోత్సవము సంధర్భముగా పాఠశాల ప్రధానోపాధ్యాయని విజయకుమారి మాట్లాడుతూ ప్రప్రదమ భారత ప్రధాని నెహ్రూ దేశానికి చేసిన సేవలు కొనియాడారు. పిల్లలు అంటే నెహ్రూ కు చాలా ఇష్టమని, చాచా అనే బిరుదు పొందారని తెలిపారు.నేటి బాలలే రేపటి పౌరులు అని తెలిపారు. పిల్లల భవిష్యత్ మంచి విద్య, వారి హక్కులు దేశానికి ఎంతో ముఖ్యమైన చెప్పే వారు. మంచి ప్రవర్తనతో దేశానికి గర్వ కారణం గా ఎదగాలని నెహ్రూ ఆశించేవారని తెలిపారు.ఎకడమిక్ చదువు సంభందించి, రోజువారి యూనిఫారమ్, అటెండెన్స్ సంభందించిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది.సీనియర్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు నాగరాజు విద్యార్థినీ విద్యార్థులకు పదిరకాల స్వీట్స్ ను స్పాన్సర్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు నాగేంద్రరావు, నాగరాజు, ఫిలోమిన, జయకుమారి, దుర్గామల్లేశ్వరరావు, శ్రీమంగలక్ష్మి, వెంకటరమణ, రాజేంద్రప్రసాద్, భోగిప్రసాద్, కృష్ణ కుమారి,ఫిజికల్ డైరక్టర్ రవీంద్ర పాల్గొన్నారు.

మూలమలుపు వద్ద మృత్యుశకటం..

లారీ ఢీకొని యువకుడు దుర్మరణం!

- చింతూరు పోలీస్ స్టేషన్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం..
- 22 ఏళ్ల యువకుడు అక్కడికక్కడే మృతి..
- మరో యువకుడికి తప్పిన ప్రమాదం

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

పోలవరం జిల్లా చింతూరు మన్యంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టడంతో 22 ఏళ్ల యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన విషాద ఘటన మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జరిగింది. వివరాల్లోకి వెళితే.. వీఆర్ పురం మండలంలోని చింతరేవుపల్లి గ్రామానికి చెందిన ముత్యాల రాజ్ కుమార్ (22), రేవు దుర్గాప్రసాద్ ఇద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై మోతుగూడెం వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో రాజమండ్రి వైపు నుంచి వస్తున్న లారీ, చింతూరు పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న మూలమలుపు వద్ద వీరి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో



ద్విచక్ర వాహనంపై ఉన్న రాజ్ కుమార్ తీవ్రంగా గాయపడి తల నుజ్జునుజ్జు కావడంతో సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు. అదే వాహనంపై ఉన్న రేవు దుర్గాప్రసాద్ అదృష్టవశాత్తూ ఎలాంటి గాయాలు కాకుండా బయటపడ్డాడు. కళ్లముందే స్నేహితుడు ప్రాణాలు కోల్పోవడంతో విషాదంలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న చింతూరు ఎస్ఐ సంతోష్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాద వివరాలను సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి మృతితో చింతరేవుపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మొల్లేరు వైభవంగా పడిపూజ

మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి గంగవరం

అయ్యప్ప స్వామి శరణుఘోషతో మొల్లేరు గ్రామం భక్తిపారవశ్యంలో మునిగిపోయింది గంగవరం మండలం మొల్లేరు గ్రామంలో శనివారం రాత్రి అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు గురుస్వామి కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు గురుస్వాముల సమక్షంలో పూజా కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి మహోత్సవంలో భాగంగా తొలుత గణపతి పూజ కలశ పూజ నిర్వహించి అనంతరం అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు పడిపూజ చేపట్టారు స్వామివారి భక్తిగీతాలు,శరణుఘోషలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన గురుస్వాములకు నిర్వాహకులు ఘనంగా సత్కరించి గౌరవించారు ఈ వేడుకకు సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలు పొందారు భక్తుల సమిష్టి భాగస్వామ్యంతో పడిపూజ మహోత్సవం భక్తి వైభవానికి ప్రతీకగా నిలిచింది అయ్యప్ప నామస్మరణతో మొల్లేరు గ్రామం మార్మోగింది

ఎన్నికల నేపథ్యంలో గోటువానిపాలెం జిల్లా

సరిహద్దులో పోలీసుల వాహన తనిఖీలు



ప్రజా భూమి ప్రతినిధి అడ్డతీగల

ఎన్నికల నేపథ్యంలో నగదు, మద్యం తదితర నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. పోలవరం జిల్లా ఎస్పీ కె. చక్రవర్తి ఆదేశాల మేరకు, అడ్డతీగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గజేంద్ర కుమార్ సూచనలతో అడ్డతీగల ఎస్ఐ బి. వినోద్ సిబ్బందిని గోటువానిపాలెం గ్రామ శివారులోని జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద విధులకు నియమించారు.ఈ క్రమంలో జిల్లా సరిహద్దు మీదుగా రాకపోకలు సాగించే వాహనాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా నగదు, మద్యం ఇతర వస్తువుల రవాణా జరగకుండా నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారు.ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఎం. రామ్మోహన్, ఏఆర్ కానిస్టేబుళ్లు కేఎస్ దొర, సీతారామయ్య పాల్గొంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

డిసెంబర్ 2 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు

- పీజీఆర్ఎస్ కౌంటర్ అందుబాటులో లేని సమయంలో 1100కు ఫోన్ చేయాలి
- వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 95523 00009 ద్వారా ఫిర్యాదుల నమోదులి
- ఫిర్యాదుల పరిష్కారంపై క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా అభిప్రాయాల సేకరణ
- జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి రంపచోడవరం

పోలవరం జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మూడు విడతల్లో చేపట్టనున్న నేపథ్యంలో, ఎన్నికల ప్రవర్తనా నియమావళి డిసెంబర్ 2వ తేదీ వరకు అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం (నవంబర్ 16) నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను పరిష్కరించిన అనంతరం, ఆ పరిష్కారంపై పౌరుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ప్రభుత్వం క్యూఆర్ కోడ్, వాట్సాప్ ఆధారిత అభిప్రాయ సేకరణ విధానాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదు పరిష్కారమైన వెంటనే సంబంధిత క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలను నమోదు



చేయవచ్చని, వాట్సాప్ ద్వారా కూడా స్పందించవచ్చని పేర్కొన్నారు. ప్రజల నుంచి అందే నిజమైన అభిప్రాయాలు ఫిర్యాదుల పరిష్కారంలో సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు దోహదపడతా యని తెలిపారు. పీజీఆర్ఎస్ కౌంటర్ అందుబాటులో లేని సమయంలో ప్రజలు తమ సమస్యలు, ఫిర్యాదులను నమోదు చేసుకునేందుకు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా 95523 00009 వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ ద్వారా అందుబాటులో ఉన్న ఫిర్యాదుల నమోదు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శించి కూడా ఫిర్యాదులను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. క్యూఆర్ కోడ్‌లను అన్ని స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రముఖంగా ప్రదర్శించాలని, పోస్టర్లు, బ్యానర్లు, నోటీసుల ద్వారా వాట్సాప్ అభిప్రాయ సేకరణ విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంపై అభిప్రాయాలను తెలియజేయడం పూర్తిగా పౌరుల స్వచ్ఛంద నిర్ణయమని, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రజలు తమ నిజమైన అభిప్రాయాలను వెల్లడించేలా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు.

జల్.. జంగిల్.. జమీన్ కోసం పోరాడిన గిరిజన వీరుడు బిర్సా ముండా!

- విద్యార్థినులకు బిర్సా ముండా జీవిత చరిత్రను వివరించిన హెచ్ఎం మురళి మనోహర్‌రావు
- ఆదివాసీ సంప్రదాయ నృత్యాలతో అకట్టుకున్న విద్యార్థినులు



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, ధర్తి ఆబా బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను సోములగూడెం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళి మనోహర్ రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలకుల దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా బిర్సా ముండా సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. గిరిజనుల హక్కులు, వారి భూములు, అడవులు, జల వనరుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం ఆదివాసీ సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బిర్సా ముండా జీవిత చరిత్ర, త్యాగాలు, పోరాట స్ఫూర్తిని విద్యార్థినులకు వివరించారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యలో రాణించడంతో పాటు గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినులు ఆదివాసీ సంప్రదాయ దుస్తులు ధరించి ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు దుమ్మిరి సురేష్, పూరి శివకుమార్, మడకం భద్రమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన యువకుడి కుటుంబానికి మంత్రి నిమ్మల భరోసా!

- రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేత.. మరో రూ.5 లక్షల ప్రమాద బీమా కోసం కృషి

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు

అర్బన్ తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లు పట్టణంలో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో విద్యుత్ శాఖ సిబ్బందికి సహాయం చేస్తూ విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన పట్టణంలోని 10వ వార్డుకు చెందిన పలివెల కిషోర్ కుటుంబానికి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అండగా నిలిచారు. పాలకొల్లులోని. కార్యాలయం వద్ద బాధిత కుటుంబానికి విద్యుత్ శాఖ తరఫున మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని మంత్రి అందజేశారు. యువకుడు మృతి చెందిన విషయం



తెలుసుకున్న మంత్రి నిమ్మల రామానాయుడు అప్పట్లో మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటానని, ప్రభుత్వ పరంగా రావాల్సిన సహాయాన్ని అందేలా చూడటం తన బాధ్యతని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం విద్యుత్ శాఖ ద్వారా రూ.5 లక్షల పరిహారం అందేలా కృషి చేసి మంజూరు చేయించారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా లభించే ప్రమాద బీమా కింద మరో రూ.5 లక్షలు అందేలా మంత్రి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబానికి మరింత ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ.. ప్రమాదంలో యువకుడిని కోల్పోయిన కుటుంబానికి జరిగిన నష్టం ఎవరూ తీర్చలేనిదని అన్నారు. కుటుంబానికి కలిగిన తీరని లోటును పూడ్చలేకపోయినా, కష్టకాలంలో వారికి అండగా నిలిచి ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తున్నామని తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

సోమవారం 16 నవంబరు 2026

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల రెండవ రోజు కార్యక్రమం పుస్తక ప్రదర్శన.



ప్రజాభూమి పుట్టూరు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా, ఆదివారం రెండవ రోజు కార్యక్రమంగా పుట్టూరు శాఖా గ్రంథాలయం నందు లైబ్రేరియన్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ పాఠకులు రాజశేఖర్, శ్రీనివాసులు, నాగేశ్వర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి విచ్చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో సాహిత్యం, చరిత్ర, శాస్త్రం, పిల్లల కథలు మొదలగు పుస్తకాలను అందుబాటులో ఉంచడం జరిగింది. పాఠకులు మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు మరియు యువత పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ప్రకాష్ రెడ్డి , పాఠకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న ఆర్. నారాయణప్ప

సిద్ధరాంపురం జడ్పీ పాఠశాలకు రూ.10,000 విలువైన స్పోర్ట్స్ డ్రెస్సుల వితరణ



ప్రజా భూమి శింగనమల

బుక్కరాయసముద్రం మండలంలోని సిద్ధరాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రీడాభివృద్ధిని ప్రోత్సహించే ఉద్దేశంతో సిద్ధరాంపురానికి చెందిన దాత ఆర్. నారాయణప్ప రూ. 10,000 విలువైన 30 జతల స్పోర్ట్స్ డ్రెస్సులను స్పాన్సర్ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరజ తెలిపారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారికి అవసరమైన క్రీడా దుస్తులను అందించిన దాత ఆర్. నారాయణప్పకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర ప్రసాద్, పీడీ గట్టు నాగరాజు, కోటప్ప తదితరులు పాల్గొన్నారు. దాతృత్వంతో విద్యార్థులను ప్రోత్సహించిన ఆర్. నారాయణప్ప కి హృదయపూర్వక ధన్యవాదాలు.

పేదల రేషన్ సరుకుల్లోనూ కోతలేనా?

అధికారులు స్పందించేది ఎప్పుడు

చౌకధాన్యం డిపోల్లో అక్రమాల ఆరోపణలు!

గోనె సంచుల్లో బియ్యం

చక్కెర ధరపై అదనపు వసూళ్లు.. పట్టించుకోని అధికారులు?

ప్రజా భూమి శింగనమల



మండల కేంద్రంలోని చౌకధాన్యం డిపోల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ పలువురు రేషన్ కార్డుదారులు ఆరోపిస్తున్నారు. రేషన్ బియ్యం వంపిణీలో తూకం విషయంలో డీలర్లు నిబంధనలను పాటించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బియ్యాన్ని ప్లాస్టిక్ సంచుల్లో తూకం వేయాల్సి ఉండగా, కొందరు డీలర్లు గోనె సంచుల్లోనే బియ్యం తూకం వేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక గోనె సంచి బరువు సుమారు కిలో వరకు ఉంటుందని, దీంతో లబ్ధిదారులకు అందాల్సిన బియ్యంలో తక్కువ పరిమాణం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా చక్కెర విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. రూ.20 విలువైన చక్కెరకు రూ.25 వసూలు చేస్తున్నారని రేషన్ కార్డుదారులు చెబుతున్నారు. పేదలకు అందాల్సిన నిత్యావసర సరుకుల పంపిణీలో ఇలాంటి అక్రమాలకు తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత పౌరసరఫరాల శాఖ అధికారులు చౌకధాన్యం డిపోలను ఆకస్మికంగా తనిఖీ చేసి, తూకాల్లో వ్యత్యాసాలు, అధిక వసూళ్లపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

బాలుడి అదృశ్యం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లి సుభాష్‌నగర్‌కు చెందిన 15 ఏళ్ల బాలుడు అదృశ్యం కావడంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన తమ కుమారుడు తిరిగి రాకపోవడంతో ఆచూకీ కోసం బంధువులు, తెలిసిన వారి ఇళ్ల వద్ద వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే.. సుభాష్‌నగర్‌కు చెందిన దేవరాజు కుమారుడు డి.శ్రవణ్‌జ్ సేవామందిరంలోని ఏఎం లింగన్న పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అయితే ఇంటి నుంచి వెళ్లిన శ్రవణ్‌జ్ తిరిగి రాకపోవడంతో తండ్రి దేవరాజు పట్టణ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని బాలుడి ఆచూకీ కోసం విచారణ చేపట్టారు. అదృశ్యమైన సమయంలో బాలుడు గ్రీన్ కలర్ ఫుల్ షర్ట్, గ్రే కలర్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు తండ్రి తెలిపారు. బాలుడి ఆచూకీ తెలిసిన వారు లేదా ఎక్కడైనా కనిపించిన వారు వెంటనే వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ కు సమాచారం అందించాలని పోలీసులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

పంచాయతీ ఎన్నికల తొలి దశ నామినేషన్లకు పటిష్ట భద్రత



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

13 మండలాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు నామినేషన్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో పోలీసుల ప్రత్యేక నిఘా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి దశ నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం ఆదివారం ప్రతిష్ట చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఆదేశాల మేరకు తొలి దశలో ఎన్నికలు జరగనున్న 13 మండలాల పరిధిలో నామినేషన్ల కేంద్రాల వద్ద పకడ్బందీగా బందోబస్తు చేపట్టారు. నామినేషన్లు దాఖలు చేసే కేంద్రాల వద్ద ముందస్తుగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేసి, అభ్యర్థులు, వారి అనుచరులు అధిక సంఖ్యలో గుమికూడకుండా చర్యలు తీసుకున్నారు. నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం పర్యటిస్తూ పరిస్థితిని పర్యవేక్షించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి గొడవలు, ఘర్షణలు, అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సున్నిత, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాలని జిల్లా పోలీసు అధికారులు కోరారు.

ఇళ్ల కోసం ఏళ్ల నిరీక్షణ! -చివరకు కట్టిన సొమ్ము వెనక్కి..

- హిందూపురంలో 1,865 మంది టిడ్కో లబ్ధిదారులకు రూ.1.59 కోట్ల వాపసు
- మరో 1,200 ఇళ్ల నిర్మాణం పూర్తి.. -అప్పగింత కోసం ఎదురుచూపులు





ప్రజాభూమి, హిందూపురం టౌన్

సొంతింటి కల ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి జీవితకాల ఆశయం. అద్దె ఇళ్లలో ఉంటూ, నెలనెలా అద్దెలు చెల్లిస్తూ, ఎప్పటికైనా సొంత గూడు సమకూరుతుందన్న ఆశతో ప్రభుత్వ గృహ పథకాలపై ఎన్నో కుటుంబాలు నమ్మకం పెట్టుకుంటాయి. అలాంటి ఆశతోనే హిందూపురం పట్టణంలో టిడ్కో ఇళ్ల కోసం వేలాది మంది దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం నిర్దేశించిన లబ్ధిదారుల వాటా సొమ్మును డీడీల రూపంలో చెల్లించారు. అయితే వివిధ కారణాలతో కొందరికి ఇళ్లు అందలేదు. ఏళ్ల తరబడి ఎదురుచూసినప్పటికీ సొంతింటి కల నెరవేరని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఇళ్లు పొందని 1,865 మంది లబ్ధిదారులకు గతంలో చెల్లించిన వాటా సొమ్ము రూ.1,59,80,500 తిరిగి చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం ఊరటనిచ్చే పరిణామం. మరోవైపు నిర్మాణాలు పూర్తయిన 1,200 ఇళ్లను త్వరలో లబ్ధిదారులకు అప్పగించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున వెల్లడించారు. హిందూపురం పురపాలక సంఘం పరిధిలో టిడ్కో గృహ నిర్మాణాల కోసం ప్రభుత్వం మూడు క్యాటగిరీలుగా విభజించి మొత్తం 3,065 ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. క్యాటగిరీల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేసి, ప్రభుత్వం నిర్దేశించిన వాటా మొత్తాలను డీడీల రూపంలో స్వీకరించింది. ఇల్లు కేటాయింపు జరుగుతుందన్న నమ్మకంతో పేద కుటుంబాలు తమ ఆర్థిక స్థోమతకు మించి కూడా డబ్బులు సమకూర్చుకుని చెల్లించాయి. అయితే మొత్తం ఇళ్లలో 1,200 మాత్రమే నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయి. మిగిలిన 1,865 ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులకు వాటా సొమ్ము తిరిగి చెల్లించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లలో క్యాటగిరీ-1 కింద 720, క్యాటగిరీ-2 కింద 384, క్యాటగిరీ-3 కింద 96 ఇళ్లు ఉన్నాయి. ఈ మూడు విభాగాల్లో కలిపి 1,200 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. త్వరలో వాటిని లబ్ధిదారులకు అప్పగించనున్నట్లు కమిషనర్ ప్రకటించారు. అయితే ఇళ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ లబ్ధిదారులకు అప్పగింత ఎప్పుడు జరుగుతుంది? గృహప్రవేశాలు ఎప్పటికి సాధ్యమవుతాయి? అనే అంశాలపై ఆయా కుటుంబాల్లో ఆసక్తి నెలకొంది. మరోవైపు ఇళ్లు పొందని లబ్ధిదారుల వాటా సొమ్ము వాపసు వివరాలను పరిశీలిస్తే క్యాటగిరీ-1లో 1,430 మందికి రూ.7,16,000, క్యాటగిరీ-2లో 172 మందికి రూ.35,39,500, క్యాటగిరీ-3లో 263 మందికి రూ.1,17,25,000 చెల్లించాల్సి ఉంది. ఈ మూడు క్యాటగిరీల్లో కలిపి 1,865 మంది లబ్ధిదారులకు రూ.1.59 కోట్లకు పైగా తిరిగి చెల్లించనున్నారు. ముఖ్యంగా క్యాటగిరీ-3లోనే అత్యధికంగా రూ.1.17 కోట్లకు పైగా వాపసు చేయాల్సి ఉండటం గమనార్హం. ఇళ్ల కోసం చెల్లించిన సొమ్ము తిరిగి అందితే కుటుంబాల ఆర్థిక అవసరాలకు కొంతైనా వెసులుబాటు కలుగుతుందని లబ్ధిదారులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే లబ్ధిదారుల్లో కొందరు మరణించడం, మరికొందరు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వంటి పరిస్థితులు కూడా ఉన్నాయి. అలాంటి కుటుంబాలు సైతం వాపసు సొమ్ము పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. లబ్ధిదారుడు మరణించి ఉంటే కుటుంబ సభ్యులు వారసత్వ ధ్రువీకరణ పత్రం, స్వీయ ధ్రువీకరణ పత్రం, ఆధార్, మొబైల్ నంబర్, డీడీ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన లేదా అందుబాటులో లేని లబ్ధిదారుల తరఫున కుటుంబ సభ్యులు లేదా అధీకృత వ్యక్తులు సంబంధిత అధికార పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇళ్ల అప్పగింత ఎప్పుడు...

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 1,865 మంది లబ్ధిదారులకు రూ.1.59 కోట్లకు పైగా వాటా సొమ్ము తిరిగి అందనుండగా, మరో 1,200 కుటుంబాలకు సొంతింటి కల నెరవేరే అవకాశం ఏర్పడింది. అయితే ఇళ్ల అప్పగింత ఎప్పుడు, సొమ్ము వాపసు ఎప్పటికి, ఈ రెండు ప్రక్రియలు ఎప్పటిలోగా పూర్తవుతాయన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను త్వరితగతిన లబ్ధిదారులకు అప్పగించడంతో పాటు, వాపసు పొందాల్సిన ప్రతి ఒక్కరి వివరాలను సేకరించి ఎలాంటి జాప్యం, ఇబ్బందులు లేకుండా వారి బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ చేయాలి. ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయం క్షేత్రస్థాయిలో అమలైతేనే ఇన్నాళ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నిజమైన ఊరట లభిస్తుంది.

అర్హులెవరూ ఆందోళన చెందొద్దు – మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

లబ్ధిదారులకు ప్రతి పైసా తిరిగి చెల్లిస్తాం. ప్రభుత్వం ఆదేశించిన మేరకు అర్హులైన వారందరికీ వాటా సొమ్ము అందిస్తాం. పత్రాలు సమర్పించిన ప్రతి ఒక్కరి వివరాలను పరిశీలించి నిబంధనల ప్రకారం వాపసు ప్రక్రియ చేపడతాం. అలాగే మొత్తం 3,065 ఇళ్లలో ఇప్పటికే 1,200 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, వాటిని త్వరలో లబ్ధిదారులకు అప్పగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. వాటా సొమ్ము వాపసు పొందేందుకు అర్హులైన వారు తమ ఆధార్, మొబైల్ నంబర్, గతంలో చెల్లించిన డీడీ వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలతో పాటు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను మున్సిపల్ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో సమర్పించాలని సూచించారు. లబ్ధిదారులు మరణించి ఉంటే వారి కుటుంబ సభ్యులు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లయితే వారి తరఫున కుటుంబ సభ్యులు లేదా అధీకృత వ్యక్తులు సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇందుకోసం సీఎల్టీసీ అధికారి ఇ. రామచంద్రను సంప్రదించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

తప్పిదాలు పునరావృతం కాకూడదు

-14 గ్రామ పంచాయతీల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలి-ముఖ్య నాయకుల సమావేశంలో గుడ్డంపల్లి వేణురెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ముఖ్య నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి సూచించారు. హిందూపురం రూరల్ మండలంలోని 14 గ్రామపంచాయతీల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో హిందూపురం రూరల్ మండలం ఎం.బీరేపల్లిలో ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీల ముఖ్య నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ పరిస్థితి, ఎన్నికల సన్నద్ధత, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. గత మున్సిపల్, ప్రాదేశిక, జిల్లా పరిషత్ ఎన్నికల్లో జరిగిన పరిణామాలను సమీక్షించి, వాటి నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ మున్సిపల్, ప్రాదేశిక, జిల్లా పరిషత్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నైతికంగా విజయం సాధించినప్పటికీ, అధికార పార్టీ నాయకులు అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకుని ఓట్ల ప్రకటించుకున్నారని ఆరోపించారు. గత ఎన్నికల్లో చోటుచేసుకున్న పొరపాట్లను గుర్తించి, గ్రామపంచాయతీ ఎన్నికల్లో అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అసంతరం అదే కేంద్రంలో ఓట్ల లెక్కింపు చేపట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ ప్రక్రియపై నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తంగా ఉండి, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తే రూరల్ మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయవచ్చని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా పనిచేస్తూ ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్ధారెడ్డితో పాటు గ్రామ పంచాయతీకి చెందిన ముఖ్య నాయకులు, మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసీ మహానేత బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

గిరిజన హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బిర్సా ముండా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మేడిద శ్రీనివాసరావు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ఆదివాసీ హక్కుల పోరాట వీరుడు మహానేత బిర్సా ముండా జయంతి వేడుకలను అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి (డిప్యూటీ డైరెక్టర్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్) మేడిద శ్రీనివాసరావు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేడిద శ్రీనివాసరావు మాట్లాడుతూ... బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజనులను ఏకం చేసి, ఆదివాసీ హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు బిర్సా ముండా అని కొనియాడారు. తన ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటంలో ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, నేటి యువత ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎం. అనిల్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు డి. ప్రవంతి, జూనియర్ అసిస్టెంట్, పి. లోకేష్, ఎం. గోపి, పి. హిమసాగర్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సతీష్, కోఆర్డినేటర్ బలరాముడు, ఆఫీస్ డ్రైవర్ వై. మంజు, అటెండర్లు బి భాగ్యమ్మ, టి. కేశవయ్య, నైట్ వాచ్‌మెన్ హెచ్. వెంకటేశ్వర్లు తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పించారు.

ప్రమాదం అని తెలిసినా పట్టించుకోరా..!

-ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పందుల గుంపులు.....



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రమాదం పొంచి ఉందని తెలిసినా సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు, ప్రజల భద్రత విషయంలో ఇంత నిర్లక్ష్యమా... అన్న ప్రశ్నలు హిందూపురం పట్టణంలోని ధర్మపురం బైపాస్ రోడ్డులో నెలకొన్న పరిస్థితులను చూస్తే తలెత్తుతున్నాయి. పోలీస్ క్వార్టర్స్ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పందులు గుంపులుగా సంచరిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. అత్యంత ప్రమాదకరమైన విద్యుత్ పరికరాలు ఉన్న ప్రాంతంలో పందులు స్వేచ్ఛగా తిరుగుతున్నా సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్య వెళ్లలేదా.. లేక తెలిసినా పట్టించుకోవడం లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు ఉండటం అత్యంత అవసరం. ముఖ్యంగా ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కంచె, హెచ్చరిక బోర్డులు వంటి ఏర్పాట్లు ఉండాలి. అయితే పోలీస్ క్వార్టర్స్ సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాల్లో పందులు గుంపులుగా సంచరిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఏ మాత్రం అప్రమత్తత లోపించినా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటువైపు వెళ్లే ప్రజలు, చిన్నారులకు కూడా ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. విద్యుత్ ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించి హడావుడి చేయడం కంటే ముందుగానే ప్రమాదకర పరిస్థితులను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉంది. అయినప్పటికీ ట్రాన్స్‌ఫార్మర్ పరిసరాల భద్రతపై అధికారులు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేపట్టి, పరిసరాలను సురక్షితంగా మార్చాలని స్థానికులు కోరుతున్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ

-సీసీ కెమెరాలు తొలగించి హుండీ పగలగొట్టి నగదు అపహరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

గ్రామ నడిబొడ్డున ఉన్న దేవాలయానికే రక్షణ లేకుండా పోయింది. భక్తుల ఆరాధ్య దైవమైన ఆంజనేయస్వామి ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడటం గ్రామంలో కలకలం రేపింది. సడ్లపల్లిలోని ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దుండగులు చొరబడి హుండీని పగలగొట్టి అందులోని నగదును అపహరించినట్లు సమాచారం. ముందుగా ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను తొలగించిన దుండగులు, అనంతరం ఆలయంలోకి ప్రవేశించి హుండీని పగలగొట్టి అందులోని నగదును దోచుకెళ్లినట్లు తెలుస్తోంది. హుండీలో సుమారు రూ.80 వేల నుంచి లక్ష రూపాయల వరకు నగదు ఉన్నట్లు గ్రామస్తులు అంచనా వేస్తున్నారు. ఆలయంలోని వస్తువులను సైతం పగలగొట్టి విధ్వంసం సృష్టించినట్లు సమాచారం. గ్రామ నడిబొడ్డున ఉన్న ఆలయంలోనే అర్ధరాత్రి వేళ ఇంతటి సాహసానికి దుండగులు ఒడిగట్టడం స్థానికులను విస్మయానికి గురిచేస్తోంది. ఈ ఘటనతో గ్రామ ప్రజలు, భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడూ జనసంచారం ఉండే ప్రాంతంలోనే దొంగతనం జరగడంతో గ్రామంలో భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకునే భక్తులు సమర్పించిన కానుకలను దుండగులు అపహరించడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి, దుండగులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. గ్రామంలో రాత్రి వేళ పోలీసుల గస్తీ పెంచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మూర్ఛ వ్యాధిని నిర్లక్ష్యం చేయకూడదు..

-డాక్టర్ ఈ.టి. రామమూర్తి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మూర్ఛ వ్యాధి పట్ల ఎవరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదని, సరైన సమయంలో వైద్య చికిత్స తీసుకుంటూ క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవచ్చని ప్రముఖ వైద్యులు ఈ.టి. రామమూర్తి పేర్కొన్నారు. మూర్ఛ వ్యాధిగ్రస్తులు వైద్యుల సూచనలు పాటిస్తూ చికిత్స కొనసాగించాలని సూచించారు. ఆదివారం హిందూపురంలోని అల్ హిలాల్ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన 138వ ఉచిత మూర్ఛ వ్యాధి వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన 125 మంది మూర్ఛ వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితులను పరిశీలించారు. అవసరమైన వైద్య సలహాలు, సూచనలు అందించారు. ప్రతి ఒక్కరికీ రెండు నెలల పాటు సరిపడా మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య సేవలు పొందలేని పేదలకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వరుసగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాల ద్వారా ఎంతోమంది మూర్ఛ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ శిబిరం నిర్వహణలో పి. రామకృష్ణ, జి.ఆర్. శ్రీనివాసులు, అతావుల్లా, అబ్దుల్ హక్, గంగిరెడ్డి, అంజనారెడ్డి, భారతి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఎన్. మోహన్, బాలగంగాధర్ నాయక్, ఉగ్రప్ప, నాగేంద్రచారి, చంద్రశేఖర్ రెడ్డి, విశ్వనాథచారి తదితరులు సేవలందించారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
సోమవారం 16 నవంబరు 2026

మత్తు రహితం మనందరి హితం.. మాదక ద్రవ్యాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి - సమాజంలో విస్తృత అవగాహన అవసరం

ప్రజాభూమి,పులివెందుల



మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత అని, మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత జీవితాలనే కాకుండా కుటుంబా లు, సమాజ భవిష్యత్తును కూడా ప్రభావితం చేస్తుందని కర్నూలు జిల్లా జడ్జి మరియు రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ చైర్మన్ తూర్పింటి రామచంద్రుడు పేర్కొన్నారు.పులివెందుల పట్టణంలోని పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు గారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను తూర్పింటి రామచంద్రుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత తమ విలువైన భవిష్యత్తును కోల్పోయే ప్రమాదం ఉందని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, ఉద్యోగం, కుటుంబ బాధ్యతలు, సామాజిక సేవపై దృష్టి సారించాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులు, యువతకు చిన్న వయస్సు నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తే మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల నివారణ అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్య, వైద్య, పర్యావరణ, ప్రకృతి విపత్తు లాంటి అన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు గారు మాట్లాడుతూ సేవాసమితి ఆధ్వర్యంలో రక్తదానం, నేత్రదానం, అవయవదానం వంటి సేవా కార్యక్రమాలతో పాటు ప్రజారోగ్యం, సామాజిక సమస్యలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలనే ఉద్దేశంతో మత్తు రహితం మనందరి హితం అనే సందేశంతో పోస్టర్లను రూపొందించి ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయడంతో పాటు, యువతలో సానుకూల ఆలోచనలు, సామాజిక బాధ్యత, మంచి అలవాట్లను పెంపొందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మాదిగ ఉద్యోగ సంఘం నాయకులు, సేవాసమితి సభ్యులు, శ్రీ రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా , నాగేష్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వర్గీయ రాజారెడ్డి జయంతి వవేడుకలు



ప్రజాభూమి,పులివెందుల

కడప జిల్లాకు చెందిన రాజా ఫౌండేషన్ కేర్ అండ్ షేర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత స్వర్గీయ ఫాదర్ రాజారెడ్డి అలియాస్ డాడీ జయంతి సందర్భంగా మైలవరం దగ్గర గల డాడీహోమ్ లో రాజారెడ్డి ఫొటో నందు ఆయన జన్మదిన వేడుకలు ఆ సంస్థ సీఈఓ , పూజ ఇంటర్నేషనల్ స్కూల్ కరస్పాండెంట్ భూపానికవిత ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జయంతి కేకును కట్ చేసి,స్వీట్స్ కంపెనీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జిల్లా బిజెపి మీడియా కన్వీనర్, బీసీ నాయకురాలు భవ్య దొడ్ల వాగు పాల్గొని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం ఈ వేడుకలో డాడీహోమ్ లో ఉన్న అనాథ పిల్లలు,హెచ్ఐవి బాధితులు , వయోవృద్ధులు పాల్గొని రాజారెడ్డి కి కన్నీటితో శుభాకాంక్షలు తెలిపారు.

అలరించిన జానపద,శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం శివార్లలోని శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజా కళానిలయం, పులివెందుల ఆధ్వర్యంలో చిన్నారులు, విద్యార్థులు వివిధ రకాల నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. శాస్త్రీయ నృత్యాలు, జానపద నృత్యాలు, సినీ గీతాలకు అనుగుణంగా ప్రదర్శించిన నృత్యాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ సందర్భంగా ప్రదర్శించిన నేనో బటర్ఫై,నువ్వంటే నాకు చాలా ఇష్టం,ఎర్రా ఎర్రా రుమాలు కట్టి ,తెల్ల తెల్లని చీరలో చందమామ తదితర పాటలకు చిన్నారులు ఉత్సాహభరితంగా నృత్యాలు ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు.డాన్స్ మాస్టర్లుబి. రాజా, బి. రాజేష్ తమ విద్యార్థులకు చక్కటి శిక్షణ అందించి అద్భుతమైన ప్రదర్శనలు నిర్వహించారు. స్నేహ అమృత హస్త సేవా సమితి సభ్యులు రాజు కార్యక్రమ నిర్వహణలో సహకరించారు.ఈ కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ పర్యవేక్షణలో, సిబ్బంది ఎం. ఇస్మాయిల్ సాహెబ్, బి. సుబ్బారావు, ముని కిషోర్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

తండ్రి ఆశయ సాధన కోసం రాజకీయ అరంగేట్రం

నాగలకుంట్ల (సంచర్ల) సర్పంచ్ బరిలో ముత్యాల లక్ష్మీదేవి



ప్రజాభూమి పోరుమామిళ్ల :

తండ్రి రాజకీయ అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగు పెడుతున్నట్లు ముత్యాల లక్ష్మీదేవి తెలిపారు. కడప జిల్లా పోరుమామిళ్ల మండలం నాగలకుంట్ల (సంచర్ల) గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి ఆమె ఎన్నికల బరిలో నిలున్నారు.తండ్రి అంబవరం వెంకటరెడ్డి ఆశయాలను నెరవేర్చాలనే సంకల్పంతో, భర్త ముత్యాల భాస్కర్ రెడ్డి ఆశీస్సులతో ఆమె రాజకీయ ప్రయాణానికి శ్రీకారం చుట్టారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, సహకారంతో ప్రజాసేవకు సిద్ధమయ్యారు. ఆమెకు అన్న డాక్టర్ అంబవరం కొండారెడ్డి, బావ ముత్యాల మాబురెడ్డి, తమ్ముడు జనార్దన్ రెడ్డి అండగా నిలుస్తూ ఎన్నికల ప్రచారంలో సహకారం అందిస్తున్నారు.యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని, గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో నాలుగు గ్రామాలకు చెందిన యువత, టీడీపీ కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో సోమవారం నర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ సందర్భంగా ముత్యాల లక్ష్మీదేవి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆశీస్సులు, సహకారంతో ఎన్నికల బరిలో నిలుస్తున్నానని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారం, పారిశుద్ధ్యం, రహదారుల మెరుగుదల, వీధి దీపాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. తండ్రి ఆశయాలను నెరవేర్చడంతో పాటు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు.యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ, ప్రజాసేవకు కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతున్న ముత్యాల లక్ష్మీదేవి ఎన్నికల రంగప్రవేశం నాగలకుంట్ల (సంచర్ల) గ్రామంలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

రంగసముద్రం సర్పంచ్ అభ్యర్థిగా దియ్యాల మంజుల నామినేషన్ దాఖలు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని రంగసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా దియ్యాల మంజుల నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా చేసుకొని సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచిన ఆమె, గ్రామ ప్రజల ఆశీస్సులు, సహకారంతో పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా దియ్యాల మంజుల మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్యలు లేకుండా చూడటం, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి పనులకు ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. అదేవిధంగా గ్రామంలోని ప్రతి వీధి, ప్రతి కాలనీ అభివృద్ధి చెందేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతానని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటానని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని చెప్పారు.సర్పంచ్ పదవి అంటే కేవలం హోదా మాత్రమే కాదని, అది గ్రామ ప్రజలకు సేవ చేసే గొప్ప బాధ్యత అని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.రంగసముద్రం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే తన సంకల్పమని దియ్యాల మంజుల స్పష్టం చేశారు. గ్రామ ప్రజల ఆదరాభిమానాలతో సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని ఆమె పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికలపై అవగాహన

- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలి
- సీఐ టి. నరసింహులు



ప్రజాభూమి, వేంపల్లె

రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వేంపల్లెలోని రాజీవ్‌నగర్ కాలనీలో సీఐ టి. నరసింహులు పర్యటించి స్థానికులకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా పాటించాల్సిన నియమాలు, చేయాల్సినవి, చేయకూడని పనుల గురించి వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, గొడవలకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు పోలీసులకు సహకరించాలని సీఐ నరసింహులు కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఎఫ్ పులివెందుల నియోజకవర్గ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మాదిగ ఉద్యోగుల ఐక్యతే మన బలం - సమాజ అభివృద్ధే మన లక్ష్యం



ప్రజాభూమి,పులివెందుల

మాదిగ ఉద్యోగుల సమాఖ్య పులివెందుల నియోజకవర్గ నూతన కమిటీ నిర్మాణంలో భాగంగా ఆదివారం పులివెందులలోని పాల్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికల్లో నియోజకవర్గ అధ్యక్షులుగా నందలపాటి చిరంజీవి ని, ప్రధాన కార్యదర్శిగా డి.అడవి రాముడుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గౌరవ జస్టిస్ తూర్పింటి రామచంద్రుడు , కర్నూలు జడ్జి, రాష్ట్ర వక్ఫ్ ట్రిబ్యునల్ చైర్మన్, నూతన కమిటీ సభ్యులకు మార్గదర్శనం చేశారు. ఉద్యోగుల ఐక్యత, సంఘటిత శక్తి, సామాజిక బాధ్యత, విద్యా అభివృద్ధి, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో సమాఖ్య పాత్ర గురించి దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఎంఈఎఫ్ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు ఈరి జోనష్ , శోభన్ కుమార్, రాష్ట్ర నాయకులు సాల్మన్ ,గొల్లపల్లి భాస్కర్ రావు , ఎర్రబల్లి ఓబయ్య , కే చంద్రశేఖర్,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు నందలపాటి చిరంజీవి గారు, ప్రధాన కార్యదర్శి డి అడవి రాముడు మాట్లాడుతూ, పులివెందుల నియోజకవర్గ పరిధిలోని మాదిగ ఉద్యోగులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమాఖ్యను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు విద్య, సామాజిక చైతన్యం, యువత అభివృద్ధి, ఐక్యత కోసం నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు.నూతన కమిటీ నిర్మాణం ద్వారా నియోజకవర్గంలో ఎంఈఎఫ్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ, జాతీయ నాయకత్వం సూచనలు మరియు ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుతామని తెలిపారు.

ఒక్క అవకాశం ఇవ్వండి.. సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తాం

- రహదారులు, ఇళ్ల రిజిస్ట్రేషన్లకు ప్రాధాన్యం
- నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి

ప్రజాభూమి, వేంపల్లె

ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పిస్తే వేంపల్లె పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకరులతో బీటెక్ రవి మాట్లాడుతూ సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. రహదారుల నిర్మాణం, ఇళ్ల రిజిస్ట్రేషన్లకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. గతంలో వేంపల్లె జడ్పీటీసీ విషయంలో మహమ్మద్ షబ్బీర్‌కు అవకాశం కల్పించేందుకు ప్రయత్నించినప్పటికీ, చర్చల అనంతరం సాధ్యపడకపోవడంతో ఆయన పోటీ నుంచి తప్పుకోవాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం మహమ్మద్ షబ్బీర్‌కు జడ్పీటీసీ కో-ఆప్షన్ సభ్యుడిగా అవకాశం కల్పించాలని నియోజకవర్గంలోని ఏడుగురు నాయకులు కోరగా, అందరూ సానుకూలంగా స్పందించారని, ఆయనకు పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గతంలో నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేశామని, గండి రోడ్డు నిర్మాణానికి సంబంధించి కొత్త టెండర్ల ప్రక్రియ చేపట్టామని, మరో 20 నుంచి 30 రోజుల్లో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. రాజీవ్ నగర్ కాలనీతో పాటు ఇతర కాలనీల్లో నివసిస్తున్న అర్హులైన పేదలకు కేవలం రూ.150 నామమాత్రపు రుసుముతో ఇంటి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. దీనివల్ల ఇళ్లకు యాజమాన్య హక్కులు లభించడంతో పాటు విద్య, వివాహ అవసరాలకు బ్యాంకు రుణాలు పొందేందుకు అవకాశం కలుగుతుందని వివరించారు. మైనారిటీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతో పాటు వేంపల్లె సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రజలు సహకరించి సర్పంచ్ అభ్యర్థి గౌస్ బాబా (మొండోడు)ను గెలిపించాలని బీటెక్ రవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రవితేజ రెడ్డి, టిడిపి నాయకులు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామి రెడ్డి, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, శివకృష్ణా రెడ్డి, వేమకుమార్, వీరభద్ర, తెలంగాణ వలి, మహమ్మద్, వెంకటేష్, యాసిన్, గంగాధర్ రెడ్డి, మారుతి తదితరులు పాల్గొన్నారు.

భాకరాపేటలో 'రాయల్ ఫుడ్ ప్లాజా' ప్రారంభం



ప్రజాభూమి, సిద్ధవటం: సిద్ధవటం మండలం భాకరాపేట సమీపంలోని కడప--చెన్నై జాతీయ రహదారిలో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాయల్ ఫుడ్ ప్లాజా ఫ్యామిలీ రెస్టారెంట్' ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జవహర్ భాష, స్టేట్ డైరెక్టర్ నాగూర్ వీరభద్రులు హాజరై రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ భాకరాపేట--ఒంటిమిట్ట రహదారిపై నిత్యం పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారని, ఈ ప్రాంతంలో నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించే ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. స్థానికులు, ప్రయాణికులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందుబాటు ధరల్లో అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు 10 శాతం ప్రత్యేక డిస్కౌంట్ అందించడం అభినందనీయమన్నారు. రెస్టారెంట్ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్థానికులు పాల్గొన్నారు.

నామినేషన్లు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట బందోబస్తు

- 500 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు: రాజంపేట డీఎస్పీ వెంకటరామయ్య



ప్రజాభూమి, సిద్ధవటం: గ్రామ, వార్డు సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాజంపేట డీఎస్పీ వెంకటరామయ్య కోరారు. ఆదివారం సిద్ధవటం మండల కేంద్రంలో కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కడప జిల్లా ఎస్పీ షెల్కే కె. విశ్వనాథ్ ఆదేశాల మేరకు నామినేషన్ల ప్రక్రియకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకోవడం, నామినేషన్ పత్రాలను చించడం, లాక్కోవడం లేదా ఇతరులకు ఇబ్బందులు కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నామినేషన్ల సందర్భంగా అభ్యర్థులు, వారి అనుచరులు సంయమనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. రాజంపేట నియోజకవర్గ పరిధిలో మొత్తం 500 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, కడప సీఐ రామకృష్ణ, ప్రొద్దుటూరు ఎస్సై రాఘవేంద్రరెడ్డి, సిద్ధవటం ఎస్సై హరికతో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అంకాలమ్మ తల్లి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం పర్వదినాన ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులపురస్కరించుకుని కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన



ప్రజాభూమి,పులివెందుల

59వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా రెండవ రోజు పులివెం దుల గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్ రెడ్డి తెలిపారు.వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల కు ఉపయోగపడే పుస్తకాలను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షల అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలను ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించే ప్రయత్నం అని గ్రంథాలయ అధికారి తెలిపారు . కార్యక్రమంలో లైబ్రరీ హెల్పర్ లక్ష్మీ నరసమ్మ, పాఠకులు పాల్గొన్నారు.

కడప జిల్లా ప్రథమ చికిత్సకారుల ఆత్మీయ సమావేశం

- ప్రెసిడెంట్ డాక్టర్ ఏ రమణయ్య



ప్రజా భూమి, కడప సిటీ :

ఆదివారం ఫస్ట్ ఎయిడ్ సెంటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కడపలోని చిన్న చౌక్ కమిస్ట్ భవన్లో ప్రథమ సీకిత్సకారుల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశం మునకు ముఖ్య అతిథిగా మైదుకూరు సెకండ్ క్లాస్ మే జిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ పాల్గొన్నారు.ఈ సం దర్భంగా న్యాయమూర్తి మా ట్లాడుతూ ప్రథమ చికిత్సకా రులు సామాన్య ప్రజలకు చే సేసేవ ఎంతోగొప్పదని,వారు ఇచ్చే సలహాలు సూచనలు, ప్రజలకుఎంతోఉపయోగంగా ఉంటాయని, దేశాభివృ ద్ధిలో మీ సేవలు కూడా ఎం తో ప్రాధాన్యత కలిగి ఉన్నా యని కొనియాడారు.ఈ స మావేశంలో కొండాపురం డాక్టర్ మహాదేవ రెడ్డి మా ట్లాడుతూ ప్రథమ చికిత్స కారులు అందరూ కలిసి మే లిసి ఉంటే మన సమస్యల పరిష్కారానికి ఉపయోగక రంగా ఉంటుందని, అందు కు కృషి చేస్తున్న ఫస్ట్ ఎయి డ్ సెంటర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ సమావేశంలో డాక్టర్ చంద్రప్రసాద్ తన గాన మాధుర్యంతో అలరిం చారు.పోద్దుటూరు డాక్టర్ నౌషాద్ అలీ గారు జిల్లా వ్యాప్తంగా ఉన్న సోదరుల కలయికకు నావంతు కృషి చేస్తానని అన్నారు. సంఘ అధ్యక్షులు డా. రమణయ్య మాట్లాడుతూ ఎన్ని అడ్డం కులు ఎదురైనా ఆర్ఎంపి సోదరుల ఐక్యతకు ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని, కష్ట పడే వారికి సహకరించాలని ఆయనసంఘసభ్యులందరినీ ఆయన కోరారు.ఈ సమ వేశంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

సోమవారం 16 నవంబరు 2026

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ నాయకులతో ఎమ్మెల్యే పులివర్తి నాని సమన్వయ సమావేశం..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులతో చర్చించారు.ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి వెళ్లి కూటమి బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ నెలలు నిండని జననాల దినోత్సవం..! చిన్నారుల ఆరోగ్య సంరక్షణకు భరోసా కల్పించేలా ప్రీమేథాన్ వాక్ -- 2026లో పాల్గొన్న పులివర్తి సుధారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

నవంబర్ 15 ప్రపంచ నెలలు నిండని జననాల దినోత్సవం సందర్భంగా అకాల జననాలపై అవగాహన కల్పించడం, నెలలు నిండకుండా జన్మించే చిన్నారులకు మెరుగైన వైద్య సంరక్షణ అందించాల్సిన అవసరాన్ని తెలియజేయడం, వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు భరోసా కల్పించడమే లక్ష్యంగా ఆయు ఫౌండేషన్, అంకుర హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఎం.ఆర్. పల్లి సర్కిల్‌లో నిర్వహించిన ప్రీమేథాన్ వాక్ -- 2026 కార్యక్రమంలో పులివర్తి సుధారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ.. నెలలు నిండకుండా జన్మించిన చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళనకు గురికాకుండా, వారికి అవసరమైన వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యులు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రతి చిన్నారికి మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే మనందరి లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ , కార్పొరేటర్ పృథ్వి , అంకుర హాస్పిటల్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

చంద్రగిరి బస్టాండ్ వద్ద భారీ ట్రాఫిక్ జామ్: స్తంభించిన వాహనాల రాకపోకలు!



ప్రజాభూమి ప్రతినిధి, చంద్రగిరి :

నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో ఆదివారం కావడంతో చంద్రగిరి బస్టాండ్ వద్ద జరిగే వారపు సంతకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో పరిసర ప్రాంతాల్లో విపరీతంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.సంతకు వచ్చే వారి రద్దీకి తోడు, ప్రధాన రహదారి పైనే కార్లు, ఆటోలు మరియు ఇతర వాహనాలను అడ్డదిడ్డంగా నిలపడంతో రహదారి పూర్తిగా కుంచించుకుపోయింది. దీనివల్ల బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్య స్వామి ఆలయ బోర్డు మెంబర్ పదవికి పాక్కల ఉషా రాణి రాజీనామా..!



ప్రజా భూమి ప్రతినిధి, పాకాల: (చంద్రగిరి)

తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, పాకాల మండలం, ఊట్లవారిపల్లి సమీపంలో వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ బోర్డు మెంబర్ పదవికి పాక్కల ఉషా రాణి ఆదివారం రాజీనామా చేస్తున్నానని చెప్పారు.ఈ సందర్భంగా పాక్కల ఉషా రాణి మాట్లాడుతూ స్వామి వారికి సేవ చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అయితే వ్యక్తిగత కారణాల వల్ల ఆలయ బోర్డు మెంబర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

చంద్రగిరి కూటమి సర్పంచ్ అభ్యర్థిగా దుబాసి రామ్మూర్తి ఖరారు..!



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి పట్టణ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దుబాసి రామ్మూర్తి పేరును చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని ఖరారు చేసినట్లు స్థానిక పార్టీ వర్గాలు తెలిపాయి.దుబాసి రామ్మూర్తి గతంలో పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని పరిపాలన సాగించారని స్థానికులు, కూటమి నాయకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గతంలో చంద్రగిరి పట్టణంలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిన సమయంలో, కిలోమీటర్ల మేర పైపులైన్లు వేయించి ప్రజల నీటి కష్టాలను తీర్చడంలో ఆయన కీలక పాత్ర పోషించారని స్థానిక వర్గాలుగుర్తుచేసుకుంటున్నాయి. పట్టణ ప్రజల్లో ఎవరికి ఏ అవసరం వచ్చినా తక్షణమే అందుబాటులో ఉండి స్పందిస్తారనే మంచి గుర్తింపు ఆయనకు ఉందని స్థానికుల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా అభ్యర్థి దుబాసి రామ్మూర్తి మాట్లాడుతూ.. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తనపై ఎంతో నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించారని తెలిపారు. నాయకత్వం తనపై ఉంచిన విశ్వాసాన్ని తప్పకుండా నిలబెట్టుకుంటానని ఆయన స్పష్టం చేశారు. స్థానిక పట్టణ ప్రజలు సైతం తనపై నమ్మకంతో ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

అర్ధనారీశ్వర స్వామి దేవాలయ మార్గంలో బోర్డులు ఏర్పాటు చేయండి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న అర్ధనారీశ్వర స్వామి దేవాలయ మార్గములో బోర్డులు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. పట్టణానికి కూత వేటుహొహోదూరములోని మార్గంలో బైపాస్ సమీపంలో ఉంది. నేషనల్ హైవే కు దగ్గరగా ఉండడంతో భక్తులు అధికంగా దేవస్థానానికి వెళుతున్నారు. దేవస్థానానికి వెళ్లే మార్గములో బోర్డులు లేకపోవడంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. ఇకనైనా దేవస్థాన అధికారులు స్పందించి దేవాలయానికి వెళ్లే మార్గంలో సూచిక బోర్డు ఏర్పాటు చేస్తే భక్తులు అధిక సంఖ్యలో దేవస్థానానికి వచ్చేదానికి అవకాశం ఉంది. కార్తీక మాసం కావడంతో దేవస్థానానికి అధికంగా భక్తులు వస్తున్నారు. భక్తులకు తగిన ఏర్పాట్లు కూడా దేవస్థానం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

మళ్ళీ చదువుతారా... ఓపెన్ స్కూల్ మీ కోసమే

-ఈ నెల 30 వరకు ప్రవేశాలు

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

అందరిని విద్యావంతులను చేయాలి, కుటుంబ, ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరమైన వారికి ఉన్నచోటే ఉన్నత చదువు చెప్పించాలన్న ఆలోచనతో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యావిధానం ద్వారా చర్యలు చేపట్టింది. శ్రీకాళహస్తిలో పానగల్ లోని ప్రభుత్వ ఉన్నత ఉన్నత పాఠశాల, రాజా ఇంగ్లీషు మీడియం పాఠశాలలు వేదికగా ఈ కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈనెల 15వ తేదీ వరకు ఎలాంటి రుసుము లేకుండా అడ్మిషన్స్ జరుగుతాయని, ఈనెల 30 వరకు రూ. 200 అపరాధ రుసుముతో చేరవచ్చని శ్రీకాళహస్తి ఎంఈవో అంబటి బాలయ్య వివరించారు.



అర్హులు ఎవరంటే...

పదోతరగతి మధ్యలో లేదా అంతకు లోపే బడిమానేసిన 14 ఏళ్ల వయసు పూర్తయిన వారు పదో తరగతిలో.. పదో పాసై, ఇంటర్ మధ్యలో మానేసి 15 ఏళ్లు పూర్తయిన వారికి ఇంటర్మీడియట్లో అడ్మిషన్ కల్పిస్తారు.

ఎవరికి ఉపయోగమంటే...

ఆర్థిక ఇబ్బందులు ఇతర కారణాలతో చదువుకోలేని వారికి, ప్రజాప్రతినిధులు, వృత్తి, వ్యాపార రంగాల్లో ఉన్నవారు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, కారుణ్య నియామకాల్లో తక్కువ చదువుతో ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన వారికి ఉద్యోగోన్నతికి అవకాశం లభించే విధంగా.. వీరందరికి ఓపెన్ స్కూల్లో ఉచిత బోధనతో పాటు పరీక్షలు పెట్టి ధృవీకరణ పత్రాలు అందిస్తారు. ఇవి సాధారణంగా పాసైన వారికి ఇచ్చే ధృవపత్రాలతో సమానం విలువ కలిగి ఉంటాయి.

తరగతులు నిర్వహించే విధానం

సెలవు రోజుల్లో మాత్రమే. ఇష్టమైన ఏవైనా ఐదు సబ్జెక్టులు ఎంచుకోవచ్చు. ఉచితంగా పాఠ్యపుస్తకాలు లేదా స్వీయ అభ్యసన సామగ్రి ఇంటికి పంపుతారు. జ్ఞానధార యూట్యూబ్ చానెల్, ప్రభుత్వ వెబ్ సైట్ ద్వారా ఈ-కంటెంట్ అందిస్తున్నారు. పది, ఇంటర్ లో ఫెయిల్ అయినప్పటికీ పాసైన రెండు సబ్జెక్ట మార్కులు బదలాయించుకునే అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులు, మాజీ సైనిక ఉద్యోగులు, ట్రాన్స్ జెండర్లకు ఫీజు రాయితీ ఉంటుంది.

గ్రామ సచివాలయం ద్వారా..

ఏదో కారణంతో చదువుకోలేని వారికి కనీసం ఇంటర్మీడియట్ పూర్తిచేసుకోవడానికి ఇది మంచి అవకాశం. ఏపీ ఆన్లైన్.. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా లేదా మీ దగ్గరలోని ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ను సంప్రదించి ప్రవేశం పొందొచ్చు

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షేక్ సిరాజ్ భాషా గుడ్‌బై

30 ఏళ్ల పార్టీ అనుబంధానికి ముగింపు.. బియ్యపు మధుసూదన్ రెడ్డి వేధింపులే కారణమంటూ



ప్రజా భూమి ప్రతినిధి శ్రీ కాళహస్తి టౌన్

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ సిరాజ్ భాషా పార్టీకి రాజీనామా చేశారు. గత 30 సంవత్సరాలుగా పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన తనను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అవమానకరంగా, వేధింపులకు గురిచేస్తున్నారని రాజీనామా లేఖలో పేర్కొన్నారు. పార్టీ కోసం ఎన్నో సేవలు అందించినప్పటికీ తన ఆత్మగౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించడాన్ని ఇక సహించలేనని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఓర్పుతో భరించినా పరిస్థితుల్లో మార్పు రాకపోవడంతో మనస్తాపానికి గురై ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తన రాజీనామాను ఆమోదించాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, భూమన అభినయ రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు.

చెరుకువారిపల్లిలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ.. టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు!



ప్రజా భూమి ప్రతినిధి, యర్రా వారి పాలెం:(చంద్రగిరి)

చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారి పాలెం మండలం, చెరుకువారిపల్లి పంచాయతీలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. వైసీపీకి చెందిన ఐదుగురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ప్రతిపక్ష నాయకులు టీడీపీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులను ఘన విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనతనేరి పంచాయతీ జనసేన అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కొనతం సంధ్య



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

మండలంలోని కొనతనేరి గ్రామపంచాయతీ కూటమి అభ్యర్థిగా జనసేన పార్టీ యానం విజయ భాస్కర్ సతీమణి కొనతం సంధ్య శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆశీస్సులతో కూటమి నాయకులు ఆశీస్సులతో జనసేన నాయకులు ఆశీస్సులతో కనవర్తి సచివాలయంలో ఈరోజు సర్పంచ్ అభ్యర్థిగా కొనతం సంధ్య నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ నామినేషన్ ప్రక్రియలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ప్రసాద్ జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నామినేషన్ను విజయవంతం చేశారు ఈ యొక్క నామినేషన్ ప్రక్రియకి నాకు ఎనకొండి సపోర్ట్ చేసిన ప్రతి ఒక్క జన సైనికుడికి ప్రతి ఒక్క కూటమి నాయకులకు ప్రతి ఒక్క కూటమి సభ్యులకు బంధుమిత్రులకు కొనతనేరి గ్రామ వాటర్ మహాసేయులకు ప్రతి ఒక్కరికి కొనతనేరి గ్రామం అభివృద్ధి కోసం కొనతనేరి గ్రామ ప్రజల కోసం ఎప్పుడు నేను రుణపడి ఉంటానని మనస్ఫూర్తిగా పనిచేస్తానని కొనతనేరిప్రజలందరికీ మాట ఇస్తున్నాను మీ య నం విజయ భాస్కర్

బీఎన్ కండ్రిగ మండలంలో నామినేషన్ల సందడి

తొలిరోజు 15 నామినేషన్ల దాఖలు.. సర్పంచ్ స్థానాలకు 10, వార్డు సభ్యులకు 5



ప్రజా భూమి ప్రతినిధి:-

బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా, బీఎన్ కండ్రిగ మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో రాజకీయ సందడి నెలకొంది. 2026 నవంబర్ 15వ తేదీ ఆదివారం తొలిరోజు మొత్తం 15 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీటిలో సర్పంచ్ స్థానాలకు 10 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 5 నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలోని ఏడు గ్రామపంచాయతీల పరిధిలో నామినేషన్ల వివరాలను పరిశీలిస్తే బీఎన్ కండ్రిగలో ఒకటి, కల్లివెట్టులో ఒకటి, కంచనపుట్టూరులో నాలుగు, కరణిలో ఒకటి, నెర్నికండ్రిగలో నాలుగు, పుత్తేరిలో ఒకటి, ఆర్.అనంతపురంలో మూడు నామినేషన్లు దాఖలయ్యాయి.వీటిలో కంచనపుట్టూరు, నెర్నికండ్రిగ గ్రామపంచాయతీల్లో అత్యధికంగా నాలుగు చొప్పున నామినేషన్లు దాఖలవగా, ఆర్.అనంత పురంలో మూడు నామినేషన్లు నమోదయ్యాయి. మిగిలిన గ్రామపంచాయతీల్లో ఒక్కొక్క నామినేషన్ చొప్పున దాఖలయ్యాయి. తొలిరోజే 15 నామినేషన్లు దాఖలు కావడంతో మండలంలో ఎన్నికల వాతావరణం వేడెక్కుతోంది. రానున్న రోజుల్లో మరింత మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉండటంతో గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల సంఖ్యపై ఆయా గ్రామాల్లో చర్చలు జోరందుకున్నాయి.

యూటీఎఫ్ రూరల్, అర్బన్ కమిటీల ఎన్నిక



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తిలోని కైకాల సత్రంలో ఆదివారంయూటీఎఫ్ శ్రీకాళహస్తి రూరల్, అర్బన్ కమిటీల ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.జె. రాజశేఖర్, పరిశీలకులుగా జిల్లా కోశాధికారి కోసూరు మోహన్‌బాబు వ్యవహరించారు. రూరల్ మండల అధ్యక్షుడిగా ఏ. గుణశేఖర్, ప్రధాన కార్యదర్శిగా కె.గురునాథం ఎన్నికయ్యారు. అర్బన్ మండల అధ్యక్షుడిగా ఎస్. హరికృష్ణ, ప్రధాన కార్యదర్శిగా కె.గుర్రప్ప ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎస్. నాయుడు, జిల్లా నాయకులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ మెడికల్ క్యాంపు విజయవంతం



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

శ్రీకాళహస్తి ఎంజీఎం హాస్పిటల్స్ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా ఆదివారం శ్రీకాళహస్తి కొండమిట్ట, వెలమపాలెం పాల డిపో దగ్గర నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు విజయవంతమైంది. ఈ ఉచిత మెడికల్ క్యాంపు లో శ్రీకాళహస్తి కొండమిట్ట, ఎన్టీఆర్ నగర్, మరియు వెలమపాలెం ప్రాంత ప్రజలు దాదాపు 200 మంది పాల్గొన్నారు. ఈ ఉచిత మెడికల్ క్యాంపు లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ఎంజీఎం హాస్పిటల్స్ డాక్టర్ లు డాక్టర్ వివేక్ చైతన్య (గుండె వైద్య నిపుణులు), డాక్టర్ ఉమా మహేశ్వర రావు (చిన్నపిల్లల వైద్య నిపుణులు), డాక్టర్ కార్తీక్ (ఎముకల సంబంధిత వైద్య నిపుణులు), డాక్టర్ అర్జున(పంటి సంబంధిత వైద్య నిపుణులు)మరియు డాక్టర్ పవన్ గార్లు పాల్గొని ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగానే అందించారు. ఈ కార్యక్రమం లో ఎంజీఎం హాస్పటల్స్ డైరెక్టర్ మరియు ఇండియన్ రెఫ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎంజీఎం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎన్నో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించామని అలాగే రాబోయే రోజుల్లో ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపు లు ఎన్నో నిర్వహిస్తామని అలాగే ఎంజీఎం హాస్పిటల్స్ నందు ఎన్టీఆర్ వైద్య సేవ, ఈ హెచ్ ఎస్ సేవలతో పాటు ఇప్పుడు ఈఎస్ఐ (కార్మిక భీమా సేవలు) 24 గంటలు అందుబాటులో వుంటాయని ఈ అవకాశాన్ని శ్రీకాళహస్తి మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగ పరచుకొనగలరని తెలిపారు.

ముస్లింపాలెం సర్పంచ్ బరిలో సోఫియా అలీ.. మద్దతుగా ఏకమవుతున్న గ్రామ పెద్దలు

సోఫియా అలీకి అండగా నిలిచిన గ్రామ పెద్దలు

-నూతలపాటి బ్రదర్స్,



ప్రజా భూమి ప్రతినిధి:-

వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలోని ముస్లింపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల బరిలో సోఫియా అలీ నిలవడంతో గ్రామంలో రాజకీయ వాతావరణం ఆసక్తికరంగా మారింది. ఆమె అభ్యర్థిత్వానికి మద్దతుగా నూతలపాటి కన్నయ్య నాయుడు, నూతలపాటి సీనప్ప నాయుడు, నూతలపాటి బీజేపీ రెడ్డి తదితరులతో పాటు గ్రామ పెద్దలు, ముస్లిం ప్రముఖులు ముందుకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.సోఫియా అలీకి మద్దతు ప్రకటించిన గ్రామ పెద్దలు, ప్రముఖులు గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆమెకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం, తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు.గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలనే లక్ష్యంతో సోఫియా అలీకి మద్దతు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గ్రామ పెద్దలు, వివిధ వర్గాల ప్రముఖులు ఒకే అభ్యర్థికి మద్దతుగా నిలవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రానున్న ఎన్నికల్లో సోఫియా అలీకి లభించే ప్రజాదరణ ఎలా ఉండబోతోందన్నది ఆసక్తిగా మారింది.

ఏడు పోలింగ్ కేంద్రాలకు భారీ పోలీసు బందోబస్తు

ఎన్నికల వేళ అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా 50 మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు



ప్రజా భూమి ప్రతినిధి:

– బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా, బి.ఎన్. కండ్రిగ మండలంలో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ నేపథ్యంలో పోలీసు శాఖ అప్రమత్తమైంది. మండల పరిధిలోని ఏడు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాల మేరకు సుమారు 50 మంది పోలీసు సిబ్బందిని బందోబస్తు విధుల కోసం కేటాయించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో సబ్‌ఇన్‌స్పెక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహించనున్నారు. నామినేషన్ల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి గొడవలు, ఘర్షణలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని పోలీసు శాఖ స్పష్టం చేసింది. ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని పాటిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. మండలంలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు శాఖ బందోబస్తు చర్యలు చేపట్టింది.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
సోమవారం 16 నవంబరు 2026

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి .. అనంతపురం జిల్లా వెటర్న్ జర్నలిస్టుల అసోసియేషన్ పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం
దశాబ్దాలుగా వెటర్న్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనికోసం తక్షణం కార్య చరణ ప్రణాళిక తయారు చేసుకోవాలని అనంతపురం జిల్లా వెటర్న్ జర్నలిస్టుల అసోసియేషన్ పిలుపు ఇచ్చింది. స్థానిక అనంతపురం ప్రెస్ క్లబ్ లొ ఆదివారం ఉదయం అనంతపురం జిల్లా వెటర్న్ జర్నలిస్టుల తొలి సర్వ సభ్య సమావేశం సీనియర్ జర్నలిస్ట్ ఆజాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టులు పలు తీర్మానాలు చేసుకోవడంతో పాటు భవిష్యత్ కార్యాచరణ పై తక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఈ సమావేశంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రులు ఓపి తో పాటు క్లినికల్ టెస్టులను సైతం ఉచితంగా లేదా 50% డిస్కౌంట్ సౌకర్యాన్ని కల్పించుకునేలా సంబంధిత అధికారులను కలిసేందుకు తీర్మానించుకున్నారు. అలాగే వెటర్న్ జర్నలిస్టుల ఆర్థిక ఇబ్బందులను అధిగమించెందుకు వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసుకోవాలని, దీనికోసం అనంతపురం జిల్లా నూతన కమిటీ ద్వారా సొసైటీ రిజిస్ట్రేషన్ చేసుకుని దాని ద్వారా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసుకొని వెల్ఫేర్ ఫండ్ ఉపయోగించుకోవాలని తీర్మానించుకున్నారు. ఇక అనంతపురం జిల్లాలో ఉన్న వెటరన్ జర్నలిస్టులు ప్రతి మాసం ఏదైనా ఒక రోజు సమావేశం ఏర్పాటు చేసుకొని సభ్యుల మధ్య వరన్పర మంచి చెడుల కోనం చర్చించుకోవాలని తద్వారా ఒకరినొకరు సహకరించుకునేందుకు ఉపయోగపడుతుందని పలువురు సభ్యులు సూచించారు. అలాగే గత దశాబ్దాలుగా వెటర్న్ జర్నలిస్టుల కోసం పెన్షన్ సౌకర్యం, ఆరోగ్య భీమా, ఇంటి స్థల నివేసన పట్టాల కోసం పోరాడుతుంటే ప్రభుత్వం కరివేపాకులా జర్నలిస్టులను ఉపయోగించుకుంటోందని దీన్ని ఎలాగైనా కట్టడి చేసి సమస్యల పరిష్కారం కోసం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అందోళన కార్యక్రమాలను నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తీర్మానించుకున్నారు. ఈ సర్వసభ సమావేశానికి జిల్లాలోని వెటర్న్ జర్నలిస్టులు అందరూ హాజరై విజయవంతం చేయడం జరిగింది. నూతన కమిటీ ఎంపిక... అనంతపురం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఉదయం జరిగిన అనంతపురం జిల్లా వెటర్న్ జర్నలిన్టుల అసోసియేషన్ నర్వనభ్య సమావేశంలో అనంతపురం జిల్లాకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకుడిగా శ్రీ సత్యసాయి జిల్లా వెటర్న్ జర్నలిన్టుల అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ నిర్వహణలో అనంతపురం జిల్లా వెటరన్ జర్నలిస్టుల అసోసియేషన్ను అధ్యక్షుడిగా పి.మారుతి, ప్రధాన కార్యదర్శిగా భూపాలం సతీష్ బాబు, ట్రెజరర్ గా బాబా సాహెబ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నందర్భంగా వారు మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడానికి సహకరించిన వెటరన్ జర్నలిస్టులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.

ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విద్యార్థులకు పుస్తక ప్రదర్శన.. వివిధ పోటీలు, యోగా, ధ్యాన కార్యక్రమాలు



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం పుస్తక ప్రదర్శనతో పాటు విద్యార్థులకు వివిధ పోటీలు, విజ్ఞాన, యోగా, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు నిర్వహించిన పుస్తక ప్రదర్శనను కృష్ణా విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వైవిధ్యభరితమైన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్, క్విజ్ పోటీల తో పాటు సైన్స్ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రేరణాత్మక కార్యక్రమాలు, యోగా, మెడిటేషన్ కార్యక్రమాలను చేపట్టారు. సుమారు 50 మంది విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.వివిధ పోటీలను బి. రమేష్, ఉపాధ్యాయురాలు స్వర్ణలత, అడ్వకేట్ జి. అమర్, విజయనగరానికి చెందిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలోని విజ్ఞాన, ప్రేరణాత్మక కార్యక్రమాలను కిరణ్, నూర్బానీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సి. హెచ్. బాబురావు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సృజనాత్మకతను, విజ్ఞాన పిపాసను పెంపొందించేలా సాగాయి.కార్యక్రమా లన్నింటినీ జిల్లా కేంద్ర గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ సమన్వయం చేసి నిర్వహించారు.

గిరిజన హక్కుల పరిరక్షణకు, సమాజ అభ్యున్నతికి బిర్సా ముండా చేసిన సేవలు చిరస్మరణీయం

- ఘనంగా ధర్తీ ఆబా బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు

-బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవం, 'ధర్తీ ఆబా'గా ప్రసిద్ధి చెందిన భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను ఆదివారం విజయవాడలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, ఇతర గిరిజన నాయకులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడిగా బిర్సా ముండా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా కొనియాడారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం దేశ ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గిరిజన సమాజ అభ్యున్నతి, సామాజిక చైతన్యం కోసం ఆయన అందించిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులు, విద్యార్థినులు వీక్షించారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆయన ఆశయాలు, సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో వి.శ్రీను, జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి పి.జ్యోతి లక్ష్మి దేవి, కార్యాలయ సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారి డి.ప్రతిభ, కళాశాల విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సత్యసాయి బోధనలు సమస్త మానవాళికి ఆచరణీయ ఆదర్శాలు

'లవ్ ఆల్ -- సర్వ్ ఆల్' నందేశం విశ్వమానవ సౌభ్రాతృత్వానికి మార్గదర్శకం



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:
భగవాన్ శ్రీ సత్యసాయి బాబా బోధనలు సమస్త మానవాళికి ఆచరణీయమైన ఆదర్శాలని విశ్రాంత మండల విద్యాశాఖాధికారి అనుము కొండ వెంకటేశ్వర రావు అన్నారు. స్థానిక ఈడేవల్లిలోని శ్రీ సత్యసాయి బాబా మందిరంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన శ్రీ సత్యసాయి అఖండ నామ సంకీర్తన ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.'లవ్ ఆల్ -- సర్వ్ ఆల్' (అందరినీ ప్రేమించండి -- అందరికీ సేవ చేయండి) అనే దివ్య సందేశాన్ని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ప్రపంచానికి అందించారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రేమించే మనస్తత్వాన్ని అలవరచుకోవడం ద్వారా ఈర్ష్య, అసూయ, ద్వేషాలకు తావులేకుండా సమాజంలో ఐకమత్యం, సోదరభావం వెల్లివిరుస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ తోట ప్రేమ్ కుమార్, డాక్టర్ జగదీష్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ఆదిత్యమూర్తి, డాక్టర్ సత్య ఫణీంద్ర పాల్గొన్నారు. శ్రీ బాలాజీ భజన సెంటర్, శ్రీనివాస్ నగర్ భజన సెంటర్, చల్లరస్తా శ్రీ షిరిడీ సాయి భజన సెంటర్ సభ్యులతో పాటు కొజ్జిల్లిపేట శ్రీ బాలాజీ సమితి, మౌనిక గ్రీన్ సిటీ, చిలకలపూడి, ఈడేపల్లి ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు, గురువులు, తల్లిదండ్రులు కూడా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.సంస్థ ఆధ్యాత్మిక సమన్వయకర్తలు మల్లంపల్లి శ్రీనివాసరావు, ఎస్. బాలాత్రిపుర సుందరి, పి. వరప్రసాద్, కళ్యాణి, వెంకట చిన్నయ్య గుప్తా తదితరులు కార్యక్రమ నిర్వహణలో పాల్గొన్నారు. అఖండ నామ సంకీర్తన ముగింపు సందర్భంగా మహా మంగళ హారతి నిర్వహించి భక్తులకు స్వామివారి దివ్య ప్రసాదాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ కన్వీనర్ పోతుకూచి ఆంజనేయ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు రేపటి విజన్ పేరుతో కాలక్షేపం చేయడం మానుకోవాలి-: మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

నేడు పేదవాడి కడుపు నింపే ఆలోచన చేయాలి -ప్రభుత్వ అసమర్థతపై ప్రజలు చైతన్యవంతులు కావాలి

ప్రజాభూమి ప్రతినిధి,శ్రీకాకుళం :
కూటమి ప్రభుత్వం ఏర్పడినా తర్వాత రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు అసాధారణంగా పెరిగిపోయి, సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనం దుర్భరంగా మారిందని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మండిపడ్డారు. శ్రీకాకుళం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, ధరల పెరుగుదలను అదుపు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్న ఆయన.. 2024కు ముందు ఉన్న నిత్యావసరాల ధరలకు, నేటి మార్కెట్ ధరలకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని ఆధారాలతో సహా వివరిస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒకవైపు మూడు లక్షలకు పైగా కోట్ల అప్పులు చేస్తూ, మరోవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్, కరెంట్ ఛార్జీలు, స్కూల్ ఫీజుల భారంతో ప్రజలను దోచుకుంటున్నారని ఆయన మండిపడ్డారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకా ఆయన ఏమన్నారంటే..

ఒక రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తుందని నమ్మి 2024లో ప్రజలు అధికారం ఇస్తే, 2050 నాటికి రాష్ట్రాన్ని నాకున్న విజన్‌తో ప్రపంచంలోనే నెంబర్ వన్ చేస్తానని చంద్రబాబు చెప్పడం ప్రజలను మోసగించడమే. ఇలాంటి లాంగ్ టర్మ్ విజన్ గురించి చెప్పే ముందు, రాష్ట్రంలో ప్రజల సాధారణ జీవనం ఎలా నడుస్తుందో ప్రభుత్వం ఆలోచించాలి. ఒక సామాన్యుడు తన సంపాదనతో హాయిగా జీవించగలుగుతున్నాడా లేదా?, తన కష్టార్జితంతో కుటుంబ సభ్యుల కడుపు నింపగలుగుతున్నాడా? అన్నది పట్టించుకోవాలి. ఈనాడు రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు, కండక్టర్లు, తాపీ పనివారు, కలాసీలు, రైతు కూలీలు, రోజువారీ వేతనంపై బతికే కార్మికుల పరిస్థితి పూర్తిగా అధ్వానంగా మారింది. మార్కెట్‌కు వెళ్తే బియ్యం కొంటే చింతపండు కొనలేని, చింతపండు కొంటే నూనె కొనలేని దుస్థితి నెలకొంది.

2024లో ఈ ప్రభుత్వం అధికారం చేపట్టక ముందు ఉన్న ధరలకు, నేటి ధరలకు అసలు పొంతనే లేదు. బజారుకు వెళ్తే గుండె గుబేలుమనే రేట్లు కనిపిస్తుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది.

లిగతంలో సూపర్ ఫైన్ బియ్యం కిలో రూ.50 ఉంటే, నేడు రూ.85కి చేరింది.

- సాధారణ రకం బియ్యం రూ.45 నుంచి రూ.75కి పెరిగింది.
- కందిపప్పు రూ.125 నుంచి రూ.180కి, మినప్పప్పు రూ.98 నుంచి రూ.160కి ఎగబాకింది.
- శనగపప్పు రూ.69 నుంచి రూ.99కి, పెసరపప్పు రూ.90 నుంచి రెట్టింపై రూ.180కి చేరింది.
- పంచదార రూ.44 నుంచి రూ.65కి, ఉల్లిపాయలు రూ.20 నుంచి రూ.90కి పెరిగాయి.
-పామ్ ఆయిల్ రూ.90 నుంచి రూ.155కి, వేరుశనగ నూనె రూ.165 నుంచి రూ.190కి చేరి సామాన్యుడికి అందకుండా పోయాయి. పెరిగిన ఈ ధరలపై ప్రభుత్వం ఎప్పుడైనా రివ్యూ చేసిందా? ఆ పేదవాడి కన్నీరు తుడిచే ప్రయత్నం చేసిందా?

ప్రపంచ స్థాయి పెట్టుబడుల సదస్సుల పేరుతో చంద్రబాబు ప్రజలను మభ్యపెడుతున్నారు. విలువైన ప్రభుత్వ భూములను రూపాయికే కట్టబెడుతూ, వెనుక నుంచి ప్రతిఫలం పొందే దిగజారుడు పనులు చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారు. ఒకవైపు మూడు లక్షలకు పైగా కోట్ల అప్పు చేశారు. రాష్ట్ర ప్రజలు ప్రతి ఏటా మూడు లక్షల కోట్ల బడ్జెట్‌కు నిధులు సమకూరుస్తున్నా సామాన్యుడి జీవనం మాత్రం సాఫీగా సాగడం లేదు. నేటి తరాలు లేని 2050లో రాష్ట్రం నెంబర్ వన్ అయితే ఎవరికి ప్రయోజనం?

నిత్యావసరాలే కాకుండా అన్ని రంగాల్లోనూ ప్రజలపై విపరీతమైన భారం మోపారు. పెట్రోల్ ధర గతంలో రూ.109 నుంచి నేడు రూ.118కి, డీజిల్ రూ.97 నుంచి రూ.105కి, గ్యాస్ సిలిండర్ ధర రూ.855 నుంచి రూ.970కి పెరిగింది. గతంలో కరెంట్ ఛార్జీలు పెంచకుండా ఉంచితే, ఈ ప్రభుత్వం వచ్చాక మొదటిసారి హోటళ్లకు 50 శాతం పెంచింది. ట్రూ అప్ పేరుతో రూ.20 వేల కోట్ల భారం వేసింది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను వాస్తవ ధరల కంటే ఎక్కువగా పెంచేయడంతో భూములు అమ్మలేని, కొనలేని పరిస్థితి వచ్చింది. ప్రైవేట్ స్కూల్, కాలేజీ ఫీజులు 40 శాతం పెరిగిపోయినా పట్టించుకోవడం లేదు. ఇక మద్యం ధరలపై ఎన్నో కబుర్లు చెప్పిన ప్రభుత్వం, రెండున్నరేళ్లలో చీప్ లిక్కర్ ధరను రూ.180 నుంచి రూ.210కి పెంచింది. దానికి తోడు మద్యం షాపుల్లో అదనంగా మరో రూ.10 అనధికారికంగా వసూలు చేసుకునేలా మీ ప్రతినిధులకు లంచాల ద్వారాలు తెరిచారు.

ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న ఈ దోపిడీకి సామాన్య ప్రజలు గజగజలాడిపోతున్నారని ధర్మాన ప్రసాదరావు ఆక్షేపించారు. ఇంటిల్లిపాదికి భరోసా లేకుండా పోయిందని. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు భయపడేది ఒక్క ఓటుకు మాత్రమేనని స్పష్టం చేశారు. మాయమాటలతో మోసగించి, ట్రాక్ తప్పిన ఈ నిద్రపోతున్న ప్రభుత్వానికి ఎన్నికల్లో ఓటు ద్వారానే మన అసమ్మతిని, అసంతృప్తిని తెలియజేయాలని, శ్రీకాకుళం పౌరులతో పాటు రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలందరూ చైతన్యవంతులై ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు.

గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలు

- ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
గ్రంథాలయాలు సరస్వతీ నిలయాలని, ప్రజలు, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక పట్టణంలో తులసి రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రవణ కుమార చరిత్ర, సత్యహరిశ్చంద్ర వంటి చిన్న పుస్తకాలు సామాన్య బాలుడైన మోహన్‌దాస్ కరంచంద్ గాంధీని మహాత్ముడిగా తీర్చిదిద్దాయని పేర్కొన్నారు. చిరిగిపోయిన చొక్కానైనా తొడుక్కో కానీ, మంచి పుస్తకాన్ని కొనుక్కో అని సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు చెప్పిన మాటలను గుర్తుచేశారు. ప్రపంచంలోని గొప్ప నాయకులందరూ పుస్తక ప్రియులేనని తెలిపారు. గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, పుస్తక పఠనాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు.

నూతన వధూవరులకు ఆశీర్వచనం

- ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. ఎన్. తులసిరెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని సంఘం వీధికి చెందిన కారంశెట్టి జయలక్ష్మి, ఆంజనేయులు దంపతుల కుమారుడు వెంకటసాయి అఖిల్‌కు, అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలం మధునాయుడుపాలెం గ్రామానికి చెందిన రొంగలి లక్ష్మి, అప్పలనాయుడు దంపతుల కుమార్తె సత్యవతితో ఆదివారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలోవివాహం జరిగింది. ఈవేడుకకు రాజ్యసభ మాజీ సభ్యుడు, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా.ఎన్. తులసి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వెంకటేశు తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ మానవ సంబంధాల్లో భార్యాభర్తల బంధం అత్యంత పవిత్రమైనదని, వివాహం ఆ బంధానికి చట్టబద్ధతతో పాటు సామాజిక భద్రత కల్పిస్తుందని పేర్కొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు సజావుగా నామినేషన్ల ప్రక్రియ

- ఈ నెల 26న 73 గ్రామ పంచాయతీలు, 856 వార్డులకు తొలిదశ ఎన్నికలు
- నజావుగా కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ
- విజయవంతంగా నిర్వహణకు వకడ్బందీ ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ,
గ్రామ పంచాయతీల రెండో సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా జిల్లాలో తొలిదశలో ఈ నెల 26న 73 గ్రామ పంచాయతీల్లో 856 వార్డులకు 1,001 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయని.. ఇందుకు సంబంధించి ప్రస్తుతం నామినేషన్ల ప్రక్రియ జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 26వ తేదీన తొలిదశలో విజయవాడ రెవెన్యూ డివిజన్‌కు సంబంధించి జి.కొండూరు మండలంలో 22 గ్రామ పంచాయతీల్లో 224 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఇదేవిధంగా ఇబ్రహీంపట్నం మండలంలో 10 గ్రామ పంచాయతీల్లో 116 వార్డులకు, మైలవరం మండలంలో 13 గ్రామ పంచాయతీల్లో 154 వార్డులకు, విజయవాడ గ్రామీణ మండలంలో 16 గ్రామ పంచాయతీల్లో 226 వార్డులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. తిరువూరు రెవెన్యూ డివిజన్ రెడ్డిగూడెం మండలంలో 12 గ్రామ పంచాయతీల్లో 136 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. పోలింగ్ రోజునే ఫలితాల వెల్లడికి కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు: పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికార యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఏర్పాట్లు చేపట్టినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన మౌలిక సదుపాయాలు, పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధులకు నియమితులైన సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించడంతో పాటు, పోలింగ్ సామగ్రి పంపిణీ, రవాణా, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేకంగా దృష్టిసారించామన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం.. కథలతో సృజనాత్మకతకు పదును



ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి
59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆగిరిపల్లి శాఖా గ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చెప్పడం, ప్రశ్నోత్తర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి ఈజీఎస్‌వీ కుమార్ మాట్లాడుతూ చిన్నారుల్లో పఠనాసక్తిని, ఆలోచనా శక్తిని, మాట్లాడే నైపుణ్యాన్ని, విజ్ఞానాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు సృజనాత్మక ఆలోచనలు, వ్యక్తీకరణ సామర్థ్యం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

తాడిపూడిలో టీడీపీకి షాక్



ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.
ఆత్రేయపురం మండలం తాడిపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. కూటమి ప్రభుత్వ పాలన, ప్రజావ్యతిరేక విధానాలపై అసంతృప్తితో టీడీపీకి చెందిన 25 కుటుంబాలు ఆ పార్టీని వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. గ్రామానికి చెందిన గుమ్మడి కళావతి, కులుకల వరప్రసాద్, మిరియాల హెప్సిబా, నందుకుల మేరి రత్నం, నందుకుల చందు తదితరుల ఆధ్వర్యంలో 25 కుటుంబాల సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సమక్షంలో గోపాలపురంలో జరిగిన కార్యక్రమంలో వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై విశ్వాసం రోజురోజుకూ పెరుగుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనతో విసిగిపోయిన ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పార్టీకి పెరుగుతున్న ఆదరణకు ఈ చేరికలే నిదర్శనమని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

ప్రజాభూమి

జనరల్ 10

సోమవారం 16 నవంబర్ 2026

పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి

- పోలవరం జిల్లా ఎస్పీ కే చక్రవర్తి



ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం

కార్తీక మాసం సందర్భంగా ఆదివారం పుణ్యక్షేత్రాలు ఆలయాలు నది తీరాలు సందర్శించిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలవరం జిల్లా ఎస్పీ కే చక్రవర్తి ఐపీఎస్ గారు ఆదేశాలు జారీ చేశారు. పోలవరం జిల్లా ప్రకృతి అందాలకు మారుపేరుగా నిలుస్తుంది. అందువలన రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాల నుండి పర్యాటకులు ఎక్కువగా మారేడుమిల్లి రంపచోడవరం దేవీపట్నం చింతూరు ఎటపాక మండలాలలో పర్యాటక కేంద్రాలకు తరలివస్తున్నారు. ఆదివారం రంపచోడవరం పర్యాటక కేంద్రమైన సీతపల్లి వాగు వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడమైనది. సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపి నరేంద్ర ప్రసాద్ లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ సిబ్బందితో విధి నిర్వహణ చేయించినారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఎస్ఐ గారు మిక్కిలి బాధ్యత రూపంలో వ్యవహరించి పర్యాయకట్టకులకు ఏ విధమైన ఆటంకములు జరగకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చూపించినారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపి నరేంద్ర ప్రసాద్ ఎస్ఐకే రమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శ



ప్రజాభూమి ప్రతినిధి నూజివీడు

ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం గ్రామపార్టీ అధ్యక్షులు మొక్కపాటి వెంకట రామారావు మాతృమూర్తి మొక్కపాటి దమయంతి, కొండా వెంకటేసు మృతి పట్ల రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలోని వారి వారి నివాసాలకు చేరుకుని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి మంత్రి ఘననివాళులర్పించారు. స్వయంగా పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తీరని శోక సమయంలో కుటుంబ సభ్యులకు మానసిక స్థైర్యాన్ని ప్రసాదించాలని, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. పార్టీ మరియు తాము ఎల్లప్పుడూ ఆ కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.?ఈ పరామర్శ కార్యక్రమంలో కూటమిపార్టీ శ్రేణులు, మండల స్థాయినాయకులు, కార్యకర్తలు,గ్రామప్రముఖులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా
జారం చాందిని నామినేషన్ దాఖలు




ప్రజాభూమి, బుట్టాయగూడెం

మండలంలోని బుట్టాయగూడెం పంచాయతీ సర్పంచ్ పదవికి బుట్టాయగూడెం కి చెందిన జారం చాందినీ విద్యాసాగరిక తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తన నామినేషన్ ను దాఖలు చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయంలో ఆదివారం సాయంత్రం చాందిని తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్లను అధికారులకు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి జారం చాందిని విద్యాసాగరిక మాట్లాడుతూ దశాబ్ద కాలం పైగా తెలుగుదేశం పార్టీలో కార్యకర్తగా సేవలందించానని, ప్రజా సమస్యలపై పూర్తి అవగాహన ఉందని అన్నారు. పార్టీకి అందించిన సేవలతో పాటు ప్రజాసేవ చేయాలనే సత్సంకల్పంతో సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్నానని చాందిని స్పష్టం చేశారు. బుట్టాయిగూడెం పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేసి, ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని చాందిని తెలిపారు. నామినేషన్ దాఖలు కార్యక్రమానికి పార్టీ నేతలు గద్దె అబ్బులు, కలగర రామచంద్రరావు, కుందుల శ్రీను, ఎస్ ఏ ఏ బాజీ, మందపాటి మోజేష్, తదితరులు హాజరయ్యారు.

చిన్నారికి అన్నప్రాశన చేసి ఆశీర్వదించిన మంత్రి పార్థసారథి

ప్రజా భూమి ప్రతినిధి నూజివీడు



ముసునూరు మండలం హరిచంద్రపురం గ్రామంలో ఆదివారం పాలంచు కుటుంబానికి చెందిన చిరంజీవి సహస్రిక అన్నప్రాశన వేడుకలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారికి స్వయంగా అన్నప్రాశన చేయించి, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

పోలవరం జిల్లాలో జోరుగా నామినేషన్లు

- తొలిరోజు సర్పంచ్ పదవులకు 26, వార్డు సభ్యుల పదవులకు 36 నామినేషన్లు దాఖలు
- జిల్లాలో 12 మండలాల్లో 186 గ్రామ పంచాయతీలు, 1,734 వార్డులకు రెండు విడతల్లో ఎన్నికలు
- 2,78,545 మంది ఓటర్లు.. నవంబర్ 26, 29 తేదీల్లో పోలింగ్



ప్రజా భూమి ప్రతినిధి రంపచోడవరం

పోలవరం జిల్లాలో రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు--2026లో భాగంగా తొలిరోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆదివారం జిల్లావ్యాప్తంగా సర్పంచ్ పదవులకు 26 మంది, వార్డు సభ్యుల పదవులకు 36 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి జి. భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 12 మండలాల పరిధిలో మొత్తం 186 గ్రామ పంచాయతీలకు సర్పంచ్ పదవులకు, 1,734 వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 2,78,545 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 1,734 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు, 425 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.

రెండు విడతల్లో ఎన్నికలు.. మండలాల వారీగా వివరాలు

మొదటి విడతలో నవంబర్ 26వ తేదీన ఐదు మండలాల్లోని 91 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందులో అడ్డతీగల మండలంలో 22, దేవీపట్నం మండలంలో 14, గంగవరం మండలంలో 17, రాజవొమ్మంగి మండలంలో 19, రంపచోడవరం మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. రెండవ విడతలో నవంబర్ 29వ తేదీన ఏడు మండలాల్లోని 95 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో గుర్తేడు మండలంలో 5, వై. రామవరం మండలంలో 12, చింతూరు మండలంలో 18, మారేడుమిల్లి మండలంలో 12, కూనవరం మండలంలో 16, వి.ఆర్.పురం మండలంలో 11, ఏటపాక మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

మొదటి విడత ఎన్నికల షెడ్యూల్

మొదటి విడతకు సంబంధించి నవంబర్ 15న ఎన్నికల నోటీసులు జారీ చేసి నామినేషన్ల స్వీకరణ ప్రారంభించారు. నవంబర్ 17వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. నవంబర్ 18న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 19న తిరస్కరణకు గురైన నామినేషన్లపై అప్పీళ్ల స్వీకరణ, నవంబర్ 20న అప్పీళ్ల పరిష్కారం చేపడతారు. నవంబర్ 21వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించి, అదే రోజు తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు.

రెండవ విడత ఎన్నికల షెడ్యూల్

రెండవ విడతకు సంబంధించి నవంబర్ 16న ఎన్నికల నోటిఫికేషన్, నవంబర్ 18న ఎన్నికల ప్రకటన జారీ చేయనున్నారు. నవంబర్ 20వ తేదీ నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ కాగా, నవంబర్ 21న నామినేషన్ల పరిశీలన, నవంబర్ 22న అప్పీళ్ల స్వీకరణ, నవంబర్ 23న అప్పీళ్ల పరిష్కారం చేపడతారు. నవంబర్ 24వ తేదీ నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీగా నిర్ణయించారు. అదే రోజు తుది అభ్యర్థుల జాబితా ప్రకటించనున్నారు.

పోలింగ్, ఓట్ల లెక్కింపు ఒకే రోజు

రెండు విడతల్లోనూ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ ముగిసిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి సంబంధిత పోలింగ్ కేంద్రాల్లోనే ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. అదే రోజు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థులు నిర్ణీత గడువులోగా సంబంధిత రిటర్నింగ్ అధికారుల వద్ద నామినేషన్లు దాఖలు చేయాలని, ఎన్నికల సంఘం నిబంధనలు, ప్రవర్తనా నియమావళిని తప్పనిసరిగా పాటించాలని జిల్లా పంచాయతీ అధికారి జి. భాస్కర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన ఏర్పాట్లు చేపడుతోందని తెలిపారు.

తాళ్లపూడిలో ఉమా మహేశ్వర స్వామికి లక్షపత్రి పూజ

- కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు.. మహిళల కుంకుమార్చనలు



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

కార్తీక మాసం సందర్భంగా మండల కేంద్రమైన తాళ్లపూడిలోని ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం మహా శివునికి లక్షపత్రి పూజను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తాళ్లపూడి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జంధ్యాల గంగాధర్, అశ్వని సోదరులు వేద మంత్రోచ్ఛారణల నడుమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా కుంకుమ పూజలు చేపట్టి అమ్మవారికి భక్తితో పూజలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి తాళ్లపూడి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు కూచిభట్ల ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్తీక మాసం ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయం భక్తులతో సందడిగా మారింది.

తాళ్లపూడి మండలంలో సర్పంచులకు
14, వార్డులకు 40 నామినేషన్లు

- మొదటి రోజు ఆరు గ్రామాల నుంచి నామినేషన్లు దాఖలు



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

తాళ్లపూడి మండలంలోని 11 గ్రామ పంచాయతీల్లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. తొలిరోజు సర్పంచ్ అభ్యర్థులుగా 14 మంది, వార్డు సభ్యులుగా 40 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎంపీడీవో బి. అమ్మిరాజు వెల్లడించారు. మండలంలోని మలకపల్లి, వేగేశ్వరపురం, తాళ్లపూడి, గజ్జరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో కేంద్రాల ద్వారా నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు ఆసక్తి చూపడంతో తొలిరోజే నామినేషన్ల సందడి నెలకొంది.

ప్రజా తీర్పుకు బాధ్యతగా పనిచేయాలి

- ప్రజల మన్ననలు పొందాలి
- ఐదేళ్ల విజయం.. నిరంతర ప్రజాభిమానంగా మారాలి - మంత్రి సుభాష్
- ప్రజల మధ్య ఉందాం.. పట్టణ అభివృద్ధికి బాటలు వేద్దాం
- చైర్మన్, కౌన్సిలర్లకు మంత్రి వాసంశెట్టి సుభాష్ దిశానిర్దేశం



ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి శేషారావు, కౌన్సిలర్లతో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ మేడిశెట్టి శేషారావు, కౌన్సిలర్లకు మంత్రి అభినందనలు తెలియజేస్తూ, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం లక్ష్యంగా భవిష్యత్తులో అనుసరించాల్సిన కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు నిరంతరం వివరిస్తూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా నిలవాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు చైర్మన్, కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి ప్రజా అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. కౌన్సిలర్లు లేని వార్డుల్లో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఇన్చార్జులుగా బాధ్యతలు స్వీకరించి, ఆయా ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో సాధించిన విజయం కేవలం ఐదేళ్లకే పరిమితం కాకుండా, ప్రజల ఆదరాభిమానాలతో నిరంతరం కొనసాగాలంటే ప్రజలతో మమేకమై, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని స్పష్టం చేశారు. ప్రజల మధ్య ఉందాం.. అభివృద్ధి సాధిద్దాం.. ప్రజా సేవలో తరిద్దాం.. ప్రజల మనసులు గెలుచుకుందాం.. ఐదేళ్ల విజయాన్ని శాశ్వత ప్రజాభిమానంగా మలుచుకుందాం అని మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి శేషారావు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధికి ఐక్యతే కీలకం

ప్రజా భూమి ప్రతినిధి నూజివీడు

ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన, ఓటమి చెందిన కూటమి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాజిక న్యాయం, అన్ని వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించి, గత పొరపాట్లను సరిదిద్దుకుంటూ 16 గ్రామపంచాయతీల్లో ఐక్యంగా పనిచేయాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం ఏకగ్రీవ ఎన్నికలకు ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50 శాతానికి తగ్గకుండా ప్రాతినిధ్యం కల్పించాల్సిన బాధ్యత ఉందని, అర్హులైన వారందరికీ దశలవారీగా పక్కా ఇళ్లు మంజూరు చేయడంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలుకు అవసరమైన నిధులు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఓటమి చెందిన అభ్యర్థులు, కార్యకర్తలు నిరుత్సాహపడకుండా ప్రజాసేవలో కొనసాగాలని, యువతను ప్రోత్సహిస్తూ సీనియర్ నాయకుల సలహాలు, సూచనలతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు.

డాక్టర్ బాబ్జి సేవలు చిరస్మరణీయం

- మంత్రి నిమ్మల రామానాయుడు



ప్రజాభూమి ప్రతి నిధి,పాలకొల్లు

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మూర్తి(బాబ్జి) నియోజకవర్గ ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమైనవని ఏపీ రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఇటీవల మృతి చెందిన డాక్టర్ బాబ్జి సంతాప సభ సందర్భంగా డాక్టర్ బాబ్జి చిత్రపటం వద్ద మంత్రి నిమ్మల ఆదివారం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డాక్టర్ బాబ్జి సేవలను మాజీ మంత్రి చెరకు వాడ శ్రీ రంగనాథరాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, డాక్టర్ కేఎస్వీఎన్ వర్మ, రావూరి సుధ, ఉన్న మట్ల కబర్ది,ముచ్చర్ల శ్రీరామ్,అడ్డాల వాసు, మద్దాల వాసు, సన్ సైన్ నాయుడు, ఎర్రంశెట్టి వెంకటరత్నం, ఇంటి శ్రీరాముడు, పెచ్చెట్టి బాబు,జీవి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి పార్థసారథి

ప్రజా భూమి ప్రతినిధి నూజివీడు



ముసునూరు మండలం కాట్రేనిపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం మొక్కపాటి వెంకట రామారావు మాతృమూర్తి మొక్కపాటి దమయంతి, కొండా వెంకటేశు మృతి పట్ల రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి సంతాపం వ్యక్తం చేశారు. వారి నివాసాలకు వెళ్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Sri Lakshmi Offset Printers, R.S. No.268/2;D.No. 8/180,Surampalli Village, Gannavaram Mandalam, Krishna district, Andhra Pradesh and Published from D.NO. 32-26-85/6, MSR Street Marutinagar, Eluru Road, Vijayawada-520004,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677